## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 250 | బుధవారం, ఏప్రిల్ 9, 2025 | ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2




## ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి: మంత్రి నారా లోకేశ్

ఎంతో ఘన చరిత్ర కలిగిన విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన సహాయ, సహకారాలను అందిస్తామని చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణ, యూనివర్సిటీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వైస్ ఛాన్స్ లర్ జీపీ రాజశేఖర్ తో ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేశ్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ ఏడాది ఏప్రిల్ 26వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ప్రారంభ వేడుకను నిర్వహించనున్నట్లు వీసీ వివరించారు. 1926లో ఆంధ్ర యూనివర్సిటీని స్థాపించారు. 2026 ఏప్రిల్ 26వ తేదీ వరకు ఏడాదిపాటు ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విజన్ ను వీసీ జీపీ రాజశేఖర్ ఆవిష్కరించారు. మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. విశ్వవిద్యాలయానికి పూర్వవైభవం తీసుకురావాలన్నారు. క్యూఎస్ ర్యాంకింగ్స్ లో ఆంధ్ర యూనివర్సిటీ టాప్-100లో స్థానం పొందడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే యూనివర్సిటీల్లో ఖాళీలను భర్తీచేస్తామని చెప్పారు.

### వక్ఫ్ సవరణ చట్టం అమల్లోకి వచ్చింది...

# గెజిట్ విడుదల చేసిన కేంద్రం

పార్లమెంటులో ఇటీవలే పాసైన వక్ఫ్ సవరణ బిల్లు

రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయడంతో చట్టంగా మారిన బిల్లు

ఈరోజు నుంచి అమల్లోకి తీసుకొస్తున్నట్లు గెజిట్



వక్ఫ్ సవరణ చట్టం-2025 అమల్లోకి వచ్చింది. ఈ చట్టానికి సంబంధించిన బిల్లు ఇటీవల పార్లమెంటు ఆమోదం పొందిన విషయం తెలిసిందే. దీనిని అమల్లోకి తీసుకువస్తూ కేంద్ర ప్రభుత్వం నేడు నోటిఫికేషన్ జారీ చేసింది. పార్లమెంటు ఉభయ సభల నుంచి ఆమోదం పొందిన ఈ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. దీంతో వక్ఫ్ సవరణ బిల్లు చట్టంగా మారింది. ఈ చట్టాన్ని నేటి నుంచి అమల్లోకి తీసుకువస్తున్నట్లు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా తెలియజేసింది. మరోవైపు, ఈ వక్ఫ్ చట్టంపై కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనికి సంబంధించి మొత్తం 15 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు ఈ నెల 16న విచారణ చేపట్టనుంది. కేంద్ర ప్రభుత్వం కూడా కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. తమ అభిప్రాయాలు తెలుసుకోకుండా ఎలాంటి ఆదేశాలు జారీ చేయవద్దని సుప్రీంకోర్టును కోరింది.



# వారికి ఉరే సరి

**దిల్‌సుఖ్ నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు**

బాంబు పేలుళ్ల ముష్కరులకు ఉరి ఖరారు

ఎన్ఐ కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు

అప్పీల్‌ను తిరస్కరిస్తూ..ఉరిశిక్ష వేసిన హైకోర్టు

హైదరాబాద్: దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితులను దోషులుగా నిర్ధారించిన హైకోర్టు.. వారు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పును జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధతో కూడిన ధర్మాసనం ధర్మాసనం సమర్థించింది. అలాగే ఉరిశిక్షను ఖరారు చేసింది. సుమారు 45 రోజుల పాటు హైకోర్టు సుదీర్ఘంగా విచారణను జరిపింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిందితులు సవాల్ చేశారు. విచారణ జరిపిన ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం తీర్పును వెల్లడించింది. బాంబ్ బ్లాస్ట్‌లో వీరి కుట్రను గుర్తించి దోషులుగా తేల్చింది. ఈ ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడించింది. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 130

మిగతా 2లో

# పటేల్ సిద్ధాంతానికి.. ఆర్ఎస్ భావజాలం వ్యతిరేకం

జాతీయ నేతలపై బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల కుట్రలు

మతపరమైన విభజనతో సమస్యలు పక్కదారి

పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు

కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే అధ్యక్షోపన్యాసం



అహ్మదాబాద్: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి భిన్నమైనదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్ల్యుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. నెహ్రూ- పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప నాయకులపై భాజపా- ఆర్ఎస్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఖర్గే ఆరోపించారు. మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే పథంలో సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన

మిగతా 2లో



# తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

హైదరాబాద్: తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి.. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఉందని తెలిపింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం మధ్య ట్రోపోఆవరణం వరకు విస్తరించి ఉందని, ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉత్తర వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. తర్వాత దిశను

మిగతా 2లో

# రాష్ట్రంలో బీహార్ తరహా పరిస్థితులు

పూర్తిగా దిగజారిన శాంతిభద్రతలు

రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది

2లో

రాప్తాడులోలింగమ్మ కుటుంబానికి జగన్ పరామర్శ





# దేశంలో ఎస్సీ,ఎస్టీ, బిసిల పట్ల వివక్ష

బిసిలకు జరుగుతున్న అన్యాయంపైనే నా గళం

పూలే విగ్రహ ఏర్పాటులై 11లోగా ప్రకటన చేయాలి

ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో ఎమ్మెల్సీ కవిత డిమాండ్

హైదరాబాద్: దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల జరుగుతున్న వివక్షను అడ్డుకోవాల్సి ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీసీల హక్కుల కోసం ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన దీక్షలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇది ప్రజాస్వామ్య దేశమా? అనే ప్రశ్నలను ఆమె సంధించారు. శ్రీరామనవమి సందర్భంగా

మిగతా 2లో



# సింగపూర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం

పవన్ తనయుడు మార్క్ శంకర్‌కు గాయాలు

పవన్ తనయుడు త్వరగా కోలుకోవాలి

సిఎం సహా ప్రముఖుల సందేశం

రెండోరోజూ కొనసాగిన పవన్ పర్యటన

కేరళ తరహాలో అరకు అభివృద్ధికి హామీ

మోడల్ పర్యాటక కేంద్రంగా కురిడి గ్రామం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడ్డాడు. సింగపూర్‌లోని స్కూల్ లో జరిగిన అగ్నిప్రమాదంలో అతడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. అతడితో పాటు పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈవిషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ సింగపూర్ వెళ్లనున్నారు. సింగపూర్‌లోని రివర్ వ్యాలీ

మిగతా 2లో

# 25 ఏళ్లు పూర్తిచేసుకున్న పార్టీ బిఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి

కేసులెలా పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంలో మేం లేము. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు. భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో ఎదురుదాడికి పాల్పడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ గాంధీ వెళ్లలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంటుంది. ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షలు చేస్తున్నారు. రేవంత్ విఫల సీఎం కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటుంది. నాకు దక్కనిది ఎవరికీ దక్కకూడదని రేవంత్ ఆలోచిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వెనుక వేల కోట్ల బాగోతం ఉంది. కంచ గచ్చిబౌలి భూముల వెనుక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారు. వేల కోట్ల రూపాయాల బాగోతం 2,3 రోజుల్లో చెబుతా. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి. దేశంలోని పవర్ ఫుల్ సీఎంల్లో రేవంత్ నంబర్ వన్‌గా ఉండాలని కేటీఆర్ అన్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కు చెదరలేదు. కేసీఆర్‌పై కోపంతో నీళ్లు వదిలేశారు.. పంటలు ఎండుతున్నాయి. ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా పెట్టు-కున్నారు. ఆదిత్యనాథ్ దాస్ గతంలో ఏపీ తరపున వాదించారు. ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఏపీ ప్రయోజనాల కోసమా..? ఏపీ, చంద్రబాబు కోసమే ఆదిత్యనాథ్‌ను నియమించారా..? కృష్ణాలో అన్ని జలాశయాలు నిండాయి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పంటలు ఎండుతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతి కోసం మార్చ్ 25 న పోలీసులకు రిక్వెస్ట్ చేశాము.. తొందరగా అనుమతి ఇవ్వండని నిన్న నేను డీజీపీ తో కూడా మాట్లాడాను.. 3000 బస్సుల కోసం సజ్జనార్ ను అడిగామని తెలిపారు. మా పార్టీ చరిత్రలో ఇది మరో పెద్ద మీటింగ్ అవుతుంది.. రాబోయే సంవత్సరం పాటు- ప్రోగ్రాంలు చేస్తున్నాం.. కమిటీ-లు వేయడం, మెంబెర్ షిప్ లాంటివి వెంటనే మొదలు పెడతాం.. అధ్యక్ష ఎన్నిక పెండింగ్ లో ఉంది.. అందుకోసం గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలు వేస్తున్నాం.. జిల్లా పార్టీ కార్యాలయాల్లో 6 నెలల పాటు- ప్రోగ్రాంలు చేస్తాం.. జూన్, జులై లో స్థానిక సంస్థల ఎన్నికలు పెడతారు అనుకుంటున్నాము.. మేము రెడీగా ఉన్నాం.. కేంద్రం పెట్రోలియం చార్జీలు పెంచిన దానిపై కొట్లాడతాం.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నాడు.. లగచర్ల ఘటనలో కూడా రైతుల దగ్గర నుంచే నిరసన మొదలైంది.. భూముల విషయంలో కూడా విద్యార్థులే ఉద్యమం చేశారు.. విద్యార్థులపై కేసులు ఎత్తివేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పారు.. అది మేము స్వాగతిస్తున్నాం..ఎఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అన్నట్లేనా.. 100 ఎకరాలు చదును చేయడం వల్ల.. అక్కడ దిక్కు లేక రోడ్ల మీదకు జంతువులు వస్తున్నాయని వెల్లడించారు. 16 నెలలుగా మేము ప్రధాన ప్రతిపక్షంగా మా పని మేము చేస్తున్నాం.. అని అన్నారు.

**వృద్ధిరేటులో వెనకబడ్డ తెలంగాణ: హరీష్ రావు విమర్శలు**

దేశీయ వృద్ధిరేటుతో పోలిస్తే రాష్ట్రం చాలా వెనుకబడి ఉంది. దేశ వ్యాప్తంగా సగటు జీఎస్టీ వృద్ధిరేటు 10 శాతం ఉందని హరీస్ రావు పేర్కొన్నారు. 2024-25లో రాష్ట్రం కేవలం 5.1 శాతం వృద్ధి సాధించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జీఎస్టీ వృద్ధి 12.3 శాతమన్న అసెంబ్లీలో భట్టి విక్రమార్క వ్యాఖ్యలు అవాస్తవమని తేలాయి. ఆర్థిక మంత్రి సభను మాత్రమే కాదు.. రాష్ట్ర పౌరులను మోసం చేశారు. కొవిడ్ వేళ తప్ప ఇంత తక్కువ జీఎస్టీ వృద్ధి ఎన్నడూ నమోదు కాలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం.. నిర్లక్ష్యానికి నిదర్శనం. రాష్ట్ర వృద్ధి రేటు- తగ్గడానికి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే కారణం. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఖర్చు సామర్థ్యం తగ్గిపోయింది. హైడ్రా, మూసీ ప్రక్షాళన వంటి తప్పుడు విధానాలతో పెట్టు-బడులు రావడం లేదు. ప్రజల చేతిలో డబ్బు లేకపోతే వినియోగం ఎలా పెరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అంకెల గారడీతో కాకుండా వాస్తవాల ఆధారంగా పాలన అందించాలని హరీశ్‌రావు సూచించారు.

## రాష్ట్రంలో బీహార్ తరహా పరిస్థితులు

**అనంపతురం:** రాష్ట్రంలో బీహార్ తరహా పరిస్థితులు కనిపిస్తున్నాయని వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచనల ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, శాంతిభద్రతలు దిగజారాయి.. మొత్తం రెడ్‌బుక్ పరిపాలన నడుస్తోందని మండిపడ్డారు. చంద్రబాబు ఎంత భయపెట్టినా.. ప్రలోభాలు పెట్టినా ఎంపీపీ ఎన్నికల్లో వైసీపీ గెలిచింది.. అయితే, వైసీపీ గెలిచినచోట్ల చంద్రబాబు హింసను ప్రోత్సహిస్తున్నా రని ఆరోపించారు.రాప్తాడు నియోజకవర్గం పాపిరెడ్డిపల్లికి వెళ్లిన మాజీ సీఎం వైఎస్ జగన్.. ఇటీవల హత్యకు గురైన వైసీపీ నేత కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించారు.. అసలు ఏం జరిగింది.. ఎంత మంది వచ్చారు.. ఎవరెవరిపై దాడి చేశారు.. లాంటి విషయాలపై ఆరా తీశారు.. లింగమయ్య కుటుంబాన్ని ఓదార్చారు.. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని లింగమయ్య కుటుంబానికి భరోసా ఇచ్చారు.. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సర్కార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అడుగడుగునా దౌర్జన్యాలకు పాల్పడ్డారు.. రాప్తాడులో జరిగిన ఘటన బాధాకరం అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలని సూచించారు.. అయితే, చంద్రబాబు ఎంత భయపెట్టినా, ప్రలోభాలు పెట్టినా ఎంపీపీ ఎన్నికల్లో వైసీపీ గెలిచిందని తెలిపారు.

# వారికి ఉరే సరి

మొదటి పేజీ తరువాయి

మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాపులో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్‌ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతోపాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం సుమారు 45 రోజులపాటు సుదీర్ఘ విచారణ జరిపి తీర్పు వాయిదా వేసింది. నేడు ఎన్‌ఐఏ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేసింది. లోకం చూడకుండానే.. అమ్మ కడుపులోనే ఊపిరి వదిలిన పసిగుడ్డుతోపాటు 18 మంది మరణించడం సహా 131 మంది తీవ్రగాయాల పాలయ్యేందర్నికు కారణమైన హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్లకు పాల్పడిన ఇండియన్ ముజాహిదీన్(ఐఎం) ఉగ్రవాదులకు ఉరి శిక్ష తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని హైకోర్టు తేల్చి చెప్పింది. శాంతి భద్రతలకు భంగం కలిగించడమే లక్ష్యంగా చేపట్టిన వ్యవస్థీకృత నేరంలో నిందితులు భాగస్వాములని పేర్కొంది. పునరావాసం, పరివర్తన తీసుకువచ్చే నేరాలకు ఇది అతీతమని తేల్చిచెప్పింది. నిస్సహాయులైన పురుషులు, స్త్రీలు, పిల్లలు అనే విచక్షణ లేకుండా.. సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేయడం, విచ్ఛిన్నం చేయడమే లక్ష్యంగా విచక్షణారహితంగా చంపడం తీవ్ర క్రూరత్వం పరిధిలోకి వస్తుందని మచ్చిసింగ్ కేసులో సుప్రీం కోర్టు తేల్చి చెప్పిందని గుర్తుచేసింది. నిందితుల సంస్కరణ, పునరావాసాలకు అవకాశం లేనపుడు యావజ్జీవ శిక్ష విధించడం వ్యర్థప్రయత్నమేనని పేర్కొంది. కోర్టు నియమించిన నిపుణులు, మానసిక వైద్యులు, రాష్ట్ర ప్రభుత్వ నివేదికలు సహా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని నిందితులకు సంస్కరణకు అవకాశం లేదని పేర్కొంది. కునాల్ మజుందార్ వర్సెస్ రాజస్థాన్ కేసులో కింది కోర్టు విధించిన మరణ శిక్ష ధ్రువీకరణలో హైకోర్టు పాత్ర స్పష్టంగా ఉందని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రాగద్వేషాలకు అతీతంగా కేసులోని అంశాల ఆధారంగానే నిర్ణయం వెలువరిస్తున్నామంది. పేలుళ్లకు కారకులైన ఇండియన్ ముజాహిదీన్ సంస్థకు చెందిన అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి (ఏ-2), జియావుర్ రెహ్మాన్ అలియాస్ వకాస్ (ఏ-3), మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ (ఏ-4), మహమ్మద్ అహ్మద్ సిద్దిబాప అలియాస్ యాసిన్ భత్కల్ (ఏ-5), ఐజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండే (ఏ-6)లకు ఎన్‌ఐఏ కోర్టు విధించిన మరణ శిక్షను హైకోర్టు ధ్రువీకరించింది. ఇందులో జోక్యం చేసుకోవడానికి నిందితులు సరైన కారణాలను చూపడంలో విఫలమయ్యారని పేర్కొంటూ.. నిందితులు దాఖలు చేసిన అప్పీళ్లను కొట్టివేస్తూ జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం మంగళవారం 357 పేజీల సుదీర్ఘ తీర్పు వెలువరించింది. నేరం తీవ్రత నేపథ్యంలో ఎన్‌ఐఏ చట్టం కింద దర్యాప్తునకు కేంద్రం ఆదేశాలు జారీ చేయడంలో తప్పులేదంది. అంతేగాకుండా ఎన్‌ఐఏ కోర్టు పరిధిపై నిందితులు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు, సుప్రీం కోర్టులు కూడా కొట్టివేశాయంది. ఎన్‌ఐఏ సమర్పించిన పత్రాలు, సాక్ష్యాలు, సాక్షుల వాంగ్మూలాలు అన్నింటినీ పరిశీలించాకే ఎన్‌ఐఏ కోర్టు మరణశిక్షను విధించిందని పేర్కొంది.

**పాకిస్థాన్‌లో శిక్షణ పొంది దేశంలోకి**

దర్యాప్తులో తేలిన వివరాల ప్రకారం... 'భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం చేయడానికి నిందితులు కుట్రలో భాగస్వాములయ్యారు. ఇందులో భాగంగా అమాయక ప్రజలను చంపడం ద్వారా దేశ సమగ్రత, సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసేలా, అభద్రతాభావాన్ని సృష్టించే ప్రయత్నాలు జరిగాయి. వారి లక్ష్యాన్ని పూర్తిచేయడంలో భాగంగా దేశంలో బాంబు పేలుళ్లు చేపట్టాలని నిర్ణయించారు. పాకిస్థాన్ ప్రోత్సాహంతో ఐఎస్‌ఐ నుంచి అవసరమైన ఆర్థిక, వస్తుసాయం పొందారు. ప్రణాళిక ప్రకారమే బాంబు దాడులకు పాల్పడ్డారు. దర్యాప్తులో భాగంగా గాయపడినవారు తమ వాంగ్మూలంలో బాంబు దాడులు జరిగిన తీరును పూసగుచ్చినట్లు వివరించారు. నిందితులు దానికి విరుద్ధంగా ఏమీ చెప్పలేకపోయారు. బాంబు పేలుళ్ల కారణంగానే గాయాలైనట్లు వైద్యుల నివేదికలు ధ్రువీకరించాయి. మరణాలు, గాయాలు బాంబు పేలుళ్ల ద్వారానే జరిగాయన్న దానితో విభేదించలేం. పేలుళ్లకు నిందితులే కారణమని నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందన్న నిందితుల తరఫు న్యాయవాదుల వాదనను అంగీకరించలేం' అని తీర్పులో ధర్మాసనం పేర్కొంది.

**దర్యాప్తులో లోపాలతో లబ్ధి పొందజాలరు**

ప్రాసిక్యూషన్ స్వాధీనం చేసుకున్న వస్తువులు, పంచనామాలు సందేహాలకు అతీతంగా ఉన్నాయని ధర్మాసనం పేర్కొంది. ఇందులో చిన్నచిన్న లోపాలున్నప్పటికీ వాటి ద్వారా నిందితులు లబ్ధి పొందజాలరని తేల్చిచెప్పింది. "పరిస్థితులకు అనుగుణంగా ఆధారాలు, పంచనామాలు, నిందితుల నేరాంగీకార వాంగ్మూలాలను కింది కోర్టు సవ్యంగా పరిగణనలోకి తీసుకునే తీర్పు వెలువరించింది. ఎఫ్‌ఐఆర్ రిజిస్ట్రేషన్‌లో జాప్యం జరిగిందని, అందులో సమగ్ర వివరాలు లేవని, సీజర్ చట్టబద్ధంగా జరగలేదని, ఎఫ్‌ఎస్‌ఎల్ నిపుణులను ప్రశ్నించలేదని, పంచనామా నిర్వహించిన సాక్షులను విచారించలేదన్న అభ్యంతరాలను ధర్మాసనం తోసిపుచ్చుతోంది. ఇది వ్యవస్థీకృత నేరం కావడంతో దర్యాప్తులో చిన్న చిన్న లోపాలు, దర్యాప్తు అధికారులు చేసిన చిన్నచిన్న తప్పిదాలు నిందితులను నిర్దోషులుగా ప్రకటించడానికి కారణాలు కాలేవు. అందువల్ల దర్యాప్తు సక్రమంగా లేదన్న నిందితుల తరఫు న్యాయవాది వాదనను అంగీకరించలేం. మరణ వాంగ్మూలాలు నమోదు చేయలేదన్న కారణంతో నిందితులను నిర్దోషులుగా విడుదల చేయాలన్న వాదనతోనూ ఏకీభవించలేం. అంతేగాకుండా ఈ



అంశంపై కింది కోర్టులో అభ్యంతరం వ్యక్తం చేయకపోవడాన్ని పరిగణనలోకి తీసుకుంటున్నాం. ఈ కేసును విచారించే పరిధి ఎన్‌ఐఏ కోర్టుకు ఉంది. ఉపచట్టం, ఈఎస్ చట్టం కింద ఆ కోర్టుకు కేంద్రం అనుమతి కూడా ఉంది. రెండో నిందితుడైన అసదుల్లా అక్తర్ ఇచ్చిన వాంగ్మూల ప్రకారం నిందితులు ఏరకంగా జంట పేలుళ్లకు పాల్పడ్డారనే విషయం ఇతర నిందితులు, సాక్షుల వాంగ్మూలాలతో పోల్చినప్పుడు తేలింది. పాకిస్థాన్‌లోని పంజాబ్ ముస్తఫాబాద్‌కు చెందిన జియావుర్ రెహ్మాన్ 25 రోజులపాటు నాసర్ భాయ్ అలియాస్ నసరుల్లా నుంచి తాలిబన్ శిక్షణ తీసుకున్నారని అక్తర్ పేర్కొన్నాడు. బాంబుల తయారీ, అమర్చడంలో ఇతర నిందితుల పాత్రపై ఇచ్చిన వాంగ్మూలం, సాక్షులు, పరిస్థితులకు అనుగుణంగా ఉన్న సాక్ష్యాలతో సరిపోలాయి కూడా. ఆరో నిందితుడైన ఐజాజ్ షేక్ ఇండియన్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థలో కీలక సభ్యుడని, నకిలీ గుర్తింపు కార్డులను తయారుచేసి రియాజ్ భత్కల్ ఆదేశాల మేరకు ఉగ్రవాదులకు సరఫరా చేస్తుంటారని, హవాలా ద్వారా సొమ్ము తీసుకుని కుట్ర అమలుకు వినియోగించారని ఆధారాలతో సహా ప్రాసిక్యూషన్ నిరూపించింది. ఐజాజ్ షేక్‌పై 2012లో ఒక ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినందున రెండో ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడం చెల్లదన్న వాదన సరైంది కాదు. అందులోని ఆరోపణలకు ప్రస్తుత ఎఫ్‌ఐఆర్‌లోని అంశాలకు పొంతన లేదు. ఇండియన్ ముజాహిదీన్ ఉగ్రవాదులకు నకిలీ గుర్తింపు కార్డులను రూపొందించడానికి ఐజాజ్ షేక్ ఉపయోగించిన 19 ఎలక్ట్రానిక్ పరికరాలను ఎన్‌ఐఏ స్వాధీనం చేసుకున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకున్నాం. పాకిస్థాన్ నుంచి వచ్చిన జియావుర్ రెహ్మాన్ ఐఈడీలను సిద్ధం చేయడంలో సిద్ధహస్తుడని, గ్రెనేడ్‌లు, తుపాకులు, గన్‌లు, ఏకె47 వినియోగించడంలో సిద్ధహస్తుడని ప్రాసిక్యూషన్ ఆధారాలు సమర్పించింది కూడా. ఈ నేపథ్యంలో ఎన్‌ఐఏ కోర్టు చెప్పిందే అంతిమం' అని ధర్మాసనం పేర్కొంది.

# సింగపూర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం

మొదటి పేజీ తరువాయి

షాప్‌హౌస్‌లో మంగళవారం ఉదయం 9.45 గంటలకు ఈ ఘటన చోటు-చేసుకుంది. ఈ భవనంలో చిన్నారులకు క్యాంప్ నిర్వహిస్తున్నారు. రెండు, మూడు అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. భవనం లోపల చిక్కుకున్న వారిని రక్షించి రెస్క్యూ సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో 15 మంది చిన్నారులు సహా 19 మంది గాయపడ్డారు. వీరిని స్థానిక ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ అందులో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయినట్లు- సింగపూర్ మీడియా కథనాలు వెల్లడించాయి. పవన్ కుమారుడు మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో అస్వస్థతకు గురయ్యాడు. ప్రస్తుతం అతడికి ఆసుపత్రిలో చికిత్స అందుతోంది. ఈ ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు- అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం పవన్ అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్నారు. కార్యక్రమాలను రద్దు చేసుకొని సింగపూర్ వెళ్లాలని పార్టీ నేతలు ఆయనకు సూచించారు. ఇచ్చినమాట ప్రకారం గిరిజనులను కలిసి వెళ్తానని పవన్ చెప్పారు. మంగళవారం ప్రారంభించాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు ఏర్పాట్లు చేసినందున వాటిని పూర్తిచేసి వెళ్తానన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటన ముగిసిన తర్వాత పవన్ సింగపూర్ వెళ్లనున్నారు.

**పవన్ తనయుడు త్వరగా కోలుకోవాలి**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లు స్పందించారు. సింగపూర్ లో మార్క్ శంకర్ చదువుతున్న స్కూల్లో జరిగిన అగ్ని ప్రమాద ఘటన ఆందోళన కలిగించిందని సిఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గాయాలైన మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని, భగవంతుడిని ప్రార్థిస్తున్నానని బాబు తెలిపారు. సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడిన ఘటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆ వార్త విని షాక్‌కు గురయ్యా. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలి. క్లిష్ట సమయంలో పవన్ కుటుంబం ధైర్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నానని లోకేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో పవన్‌కల్యాణ్ కుమారుడు గాయపడ్డాడు. అతడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. మార్క్ శంకర్‌తో పాటు- పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ సింగపూర్ వెళ్లనున్నారు. మార్క్ శంకర్ గాయపడడంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ చిన్నారి త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని కెటిఆర్ తన ట్విట్టర్ పేర్కొన్నారు. మార్క్ శంకర్‌కు గాయాలు కావడం బాధ కలిగించిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. త్వరగా కోలుకోవాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నానని బండి పేర్కొన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే పలువురు రాజకీయ నేతలతో పాటు పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలుపుతున్నారు. ఆ చిన్నారి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానట్లు పేర్కొన్నారు.

**రెండోరోజూ కొనసాగిన పవన్ పర్యటన**

కేరళ తరహాలో అరకు ప్రాంతాన్ని హోంటూరిజం పేరిట అభివృద్ధి చేస్తామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. కురిడి గ్రామాన్ని మోడల్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దు తామని చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండోరోజు ఆయన పర్యటన కొనసాగింది. డుంబ్రిగుడ మండలం కురిడిలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామికి పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజనుల కోరిక మేరకు గ్రామాన్ని ఆయన సందర్శించారు. అనంతరం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో పవన్ పాల్గొన్నారు. గ్రామ దేవతల ఆలయాలను అభివృద్ధి చేసి స్థానికులకు ఉపాధి కల్పిస్తామన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉద్యాన పంటల మొక్కలను అందజేస్తామని చెప్పారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, పర్యాటకశాఖ సంయుక్త కార్యాచరణతో గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, పర్యాటకానికి ప్రోత్సాహకాలు కల్పిస్తామన్నారు. కురిడి గ్రామ అభివృద్ధికి పవన్ తన సొంత నిధుల నుంచి రూ.5లక్షలు ప్రకటించారు. అడవి తల్లి బాట పేరుతో గిరిజన గ్రామాల్లో డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్ పర్యటిస్తున్న విషయం తెలిసిందే. గిరిజన గ్రామాల్లో పూర్తి స్థాయి రోడ్ల అభివృద్ధికి పవన్ చొరవతో అడుగులు పడుతున్నాయి. కాగా ఈ పర్యటనలో వాలంటీ-ర్లు పవన్ కళ్యాణ్ ను కలిశారు. తమ సమస్యలకు పరిష్కారం చూపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వాలంటీర్ వ్యవస్థపై డిప్యూటీ సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు ఏ విభాగం కిందకు వస్తారో.. జీతాలు ఎలా ఇచ్చారో చెప్పకుండానే వైసీపీ ప్రభుత్వం మిమ్మల్ని వంచించిందని చెప్పారు. వాలెంటీర్ అనే పదానికి అర్థం ఏంటో కూడా తెలియదు.. ఆ విధంగా గత ప్రభుత్వం మోసం చేసింది.. అనేక సార్లు వాంటర్లపై చర్చించాం.. మరోసారి కేబినెట్ దృష్టికి తీసుకుని వెళతాను.. వాలంటీర్లను కొనసాగిస్తామని చెప్పాం.. కానీ వాలంటీర్లు ప్రభుత్వానికి సంబంధం లేకుండా పని చేశారు.. వాలంటీ-ర్లకు సంబంధించి ఏ పేపర్ వర్క్ ప్రభుత్వం దగ్గర లేదు.. అసలు వాలంటీ-ర్ వ్యవస్థ ఉన్నట్లు- అధికారికంగా దాఖలాలే లేవు.. ప్రభుత్వ ఉద్యోగం అని చెప్పి వాలంటీర్లను మభ్యపెట్టారని డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

## మొదటి పేజీ తరువాయి

### పటేల్ సిద్ధాంతానికి..

### ఆర్ఎస్ భావజాలం వ్యతిరేకం

ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌పై ఖర్గే విరుచుకుపడుతూ, స్వాతంత్యోద్యమంలో తమ కృషిగా చూసేందుకు వారికి ఏమీ లేదని ఆయన అన్నారు. సర్దార్ పటేల్, పండిత్ నెహ్రూ మధ్య సంబంధాన్ని ఆ దిగ్గజాలకు ఒకరంటే ఒకరికి పడదనేలా చూపేందుకు అవి కుట్ర పన్నాయి. వారు ఒక నాణానికి రెండు వైపుల వారనేది వాస్తవం. వారి మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు ఉన్నాయనేందుకు దాఖలాలుగా అనేక ఘటనలు, పత్రాలు ఉన్నాయని ఖర్గే స్పష్టం చేశారు. 'వారిద్దరి మధ్య దాదాపు రోజూ ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతుండేవి. నెహ్రూజీ అన్ని విషయాలపై ఆయన సలహా తీసుకుంటుండేవారు. పటేల్ సాహెబ్ అంటే నెహ్రూజీకి అపార గౌరవం ఉంది. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభ సభ్యునిగా చేయడంలో మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ ముఖ్య పాత్ర పోషించారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకపోతే రాజ్యాంగం రచన జరిగి ఉండేదే కాదని 1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో అంబేద్కర్ స్వయంగా చెప్పారని ఖర్గే గుర్తు చేశారు. 'రాజ్యాంగ రూపకల్పన జరిగినప్పుడు గాంధీజీని, పండిత్ నెహ్రూను, డాక్టర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్‌ను ఆర్‌ఎస్‌ఎస్ తీవ్రంగా విమర్శించిందని గుర్తు చేశారు. వారు రామ్‌లీలా మైదాన్‌లో రాజ్యాంగం, ఆ నేతల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. రాజ్యాంగానికి మనువాద లక్షాలు స్ఫూర్తి కాదని కూడా వారు అన్నారని ఖర్గే ఆరోపించారు. గాంధీ, బాబా సాహెబ్ విగ్రహాలను పార్లమెంట్ ప్రాంగణంలో నుంచి తొలగించి, ఒక మూలన పెట్టడం ద్వారా మోడీ ప్రభుత్వం వారిని అవమానించిందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను కాంగ్రెస్ గౌరవిస్తుంటుందని, దానిని ఎలా రక్షించాలో పార్టీకి తెలుసునని ఖర్గే స్పష్టం చేశారు. గాంధీతో సంబంధం ఉన్న సంస్థలను బిజెపి, సంఘ్ పరివార్ వ్యక్తులు స్వాధీనం చేసుకుని, వాటిని ఆయన సైద్ధాంతిక ప్రత్యర్థులకు అప్పగిస్తున్నట్లు కూడా ఖర్గే ఆరోపించారు. దేశంలో మతపరమైన విభజనలకు ప్రయత్నిస్తున్నారు. భారత్‌లోని ప్రాథమిక సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని ఖర్గే ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా దేశ సేవలో నిమగ్నమై ఉంది. స్వాతంత్య్ర సమరంలో ఎంతో పోరాడింది. అలాంటి పార్టీకి ప్రస్తుతం దేశంలో వ్యతిరేక పరిస్థితులను సృష్టిస్తున్నారు. మన పార్టీని అంతం చేయాలని చూస్తున్నారు. స్వతంత్ర దేశం కోసం ఏమీ సాధించని వారే ఇదంతా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో సోనియా, రాహుల్, కెసి వేణుగోపాల్,దిగ్విజయ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణలో మూడురోజుల పాటు వర్షాలు

మార్చుకొని ఉత్తర-ఈశాన్య దిశగా తిరిగి.. రాగల 24గంటల్లో మధ్య బంగాళాఖాతంలో క్రమంగా బలహీనంగా పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. ఈ క్రమంలో మంగళవారం ములుగు, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. బుధవారం భూపాపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. 11న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేటతో పాటు- పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని తెలిపింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

### దేశంలో ఎస్సీ,ఎస్టీ,బిసిల పట్ల వివక్ష

రాజస్థాన్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే టికారాం జుల్లి రామాలయాన్ని దర్శించుకెళ్తే, ఆలయం మైలపడిందని అభిప్రాయపడుతూ సంప్రోక్షణ చేపట్టిన దళిత వ్యతిరేక వర్గాల చర్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దౌర్భాగ్యమైన ఘటనలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్నాయంటే, ప్రజాస్వామ్యం, సమానత్వం, సోదరభావం అన్నది కేవలం మాటలకే పరిమితమవుతోందని ఆమె వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవానికి దేశపు గౌరవనీయ రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రపతి గిరిజన మహిళ అయితే ఏమి? ఆమెను ఆహ్వానించకపోవడం బీజేపీ ప్రభుత్వం ఎస్టీ సామాజిక వర్గం పట్ల తీసుకున్న దారుణ వైఖరని పేర్కొన్నారు. బీసీలకు కూడా ఈ దేశంలో ఇప్పటికీ అనేక అవమానాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. ధర్నాలు ఎందుకు చేస్తున్నాం? అని కొంతమంది అడుగుతున్నారని, బీసీ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నా ఆవేశం, ఆవేదన ఇవి. రాజకీయ అవసరం కాదు, ఇది హక్కుల పోరాటం అని స్పష్టం చేశారు. ఈబ్ల్యూఎస్ అమలుతో 50శాతం రిజర్వేషన్ పరిమితిని ఎత్తేసిన నేపథ్యంలో, కోర్టులు రిజర్వేషన్‌ను అడ్డుకునే అవకాశమే లేదని ఆమె అభిప్రాయపడ్డారు.

## ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్ట్ అండ్ ఆర్గనైజేషన్ పల్నాడు జిల్లా ప్రెసిడెంట్ గా ఓబులాపురం రమాదేవి



ఏ.పి. వినియోగదారుల హక్కుల పరిరక్షణా సంస్థ ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ కార్యవర్గ సమావేశం. సోమవారం నరసరావుపేట పట్టణం లో ఎల్.బి. కూరగాయల మార్కెట్ వద్ద గల పిల్లి నాగన్న సత్రం ఫంక్షన్ హాల్ నందు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లి యజ్ఞ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగాను, పలు జిల్లాల పరిధిలో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కుల పరిరక్షణా సంస్థ ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్, పల్నాడు జిల్లా మహిళా ప్రెసిడెంట్ గా ఓబులాపురం రమాదేవి ఎన్నికయ్యారు. ఆర్గనైజేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ పిల్లి.యజ్ఞ నారాయణ చేతుల మీదుగా ఓబులాపురం రమాదేవి అపాయింట్మెంట్ లెటర్ అండ్ ఐడి కార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ పల్నాడు జిల్లా వ్యాప్తంగా వినియోగదారుల సమస్యలను పరిష్కారానికి ప్రతి నియోజకవర్గంలో తన వంతుగా కృషి చేస్తానని అలాగే పల్నాడు జిల్లా వ్యాప్తంగా వినియోగదారులు సమస్యలు ఏదైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు....సంప్రదించవలసిన ఫోన్ నెంబర్..9989583187






## రైతు సాధికారితకు పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం.! : ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 8, వెల్దుర్తి.

రాష్ట్రంలో వ్యవసాయానికి, రైతు సాధికారితకు ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపేట వేస్తుందని పల్నాడు జిల్లా మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. వెల్దుర్తి మండలం, వెల్దుర్తి గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ ద్వారా మంజూరైన వ్యవసాయ పని ముట్లను రైతులకు అందజేశారు. 30 తైవాన్ స్ప్రేయర్ ఇంజన్లు,20 రోటవేటర్లు, 20 కల్టివేటర్లులను 20 మంది అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, తెలుగుదేశం పార్టీ వెల్దుర్తి మండల నాయకులు పాల్గొన్నారు.



## పార్థసారధిని ఆహ్వానించిన రంగనాయకులు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 8.ఏపీ గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం లో జరిగే ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు ప్రదానోత్సవము కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రావాల్సిందిగా తెలుగు జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు రంగ నాయకులు ఆహ్వానించడం జరిగింది.



## జనసేన కార్యకర్త అకాల మరణం, మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం ప్రకటించిన ఆర్యవైశ్య సంఘం

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 8.

మాచర్ల నియోజకవర్గం మాచర్ల మండల పరిధిలోని విజయపురి సౌత్ గ్రామానికి సంబంధించిన జనసేన కార్యకర్త సురడా భూలోకం అకాల మరణం చెందడం జరిగింది. స్థానిక జనసేన కార్యకర్తలు మరియు నాయకులు కార్యకర్త మరణ వార్తను గుంటూరు జిల్లా కార్యదర్శి పులి హరి, అధికార ప్రతినిధి నక్షత్రము ప్రసాదరావు కి తెలియజేయడం జరిగింది. వారు స్థానిక జనసేన మండల అధ్యక్షులు సాంబశివరావు స్థానిక కార్యకర్తలు నాయకులతో కలిసి భౌతిక దేహాన్ని సందర్శించి మట్టి ఖర్చులు నిమిత్తం జనసేన నాయకులు కార్యకర్తలు మరియు ఆర్యవైశ్య సంఘం నాయకులు కట్టమూరి సతీష్ చేత పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కార్యదర్శి పులి హరి, అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాద్ రావు, అధ్యక్షులు గుండెబోయిన సాంబశివరావు, రుద్రాల రవి, స్థానిక నాయకులు తాడిమల్ల రాహుల్, సురడా అశోక్, శ్రీను (పండు ) పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన రైతు నంబూరి ప్రసాద్ అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**శోక సంద్రంలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఎమ్మెల్యే,మాజీ మంత్రి.**



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 08:-విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన రైతు నంబూరి ప్రసాద్ అంత్యక్రియలకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు.పుట్టపర్తి మండలం రాజువారి పల్లి గ్రామానికి చెందిన రైతు నంబూరి ప్రసాద్ పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందారు ఈ సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మంగళవారం ఆ గ్రామానికి విచ్చేసి ప్రసాద్ అంత్యక్రియలకు హాజరయ్యారు.తెలుగుదేశం పార్టీ వీరాభిమాని అయిన మృతి తో తీవ్రంగా చలించిపోయిన ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ఆ కుటుంబాన్ని పరామర్శించారు.మృతుడు ప్రసాద్ భౌతికాయానికి వారు పూలమాలవేసి నివాళు లర్పించారు.చిన్న వయసులోనే ప్రసాద్ మృతి అత్యంత బాధాకరమని,ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రసాద్ కుటుంబానికి అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ తో పాటు పల్లె కుటుంబం ఎల్లప్పుడు అండగా ఉంటుందని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి భరోసా ఇచ్చారు.మృతుడు ప్రసాద్ తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు అందించారని తెలిపారు.గ్రామంలో చిన్న వయసులోనే అత్యంత మంచి పేరు సంపాదించుకున్న వ్యక్తి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమని,అయన లేని లోటు తీర్చలేనిదన్నారు.దుఃఖ సాగరంలో ఉన్న ఆ కుటుంబానికి దేవుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరుకున్నారు.ఈ అంత్యక్రియల్లో ఎమ్మెల్యే మాజీ మంత్రి వెంట పుట్టపర్తి మండల టిడిపి కన్వీనర్ విజయ్ కుమార్ మాజీ వైస్ ఎంపీపీ బొమ్మయ్య,స్థానిక సర్పంచ్ టిడిపి నాయకులు సుభాస్ జగదీష్,టీడీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యాసంస్థల్లో రేషనలైజేషన్ ఆపాలి

**రాష్ట్ర వ్యాప్తంగా 430 జూనియర్ కళాశాలలో లెక్చరర్ పోస్టును మీద కళాశాల నుండి షిఫ్టింగ్ మరియు కన్వర్షన్ ఆపాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శేషం మహేంద్ర**



కదిరి,జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 08 :-కదిరి పట్టణం లోని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం లో పత్రిక ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శేషం మహేంద్ర పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శేషం మహేంద్ర మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యాసంస్థల్లో రేషనైజేషన్ లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 430 జూనియర్ లెక్చర్ పోస్టను వివిధ కళాశాల నుండి షిఫ్టింగ్ మరియు కన్వెన్షన్ చేయడం జరిగింది,దీనివల్ల చాలా గ్రామీణ ప్రాంతాలలో కళాశాలలో విద్యాబోధన కుంటుపడుతోంది,ఇందులో భాగంగా పురాతనమైన మరియు విద్యార్థుల సంఖ్య అత్యధికంగా గల ఆ సెక్షన్లో కలిగినటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కదిరి లో అర్థశాస్త్రం,ఆంగ్ల శాస్త్రం, వ్యాయామ అధ్యాపక పోస్టులు వేరే కళాశాలకు బదిలీ చేయడం జరిగింది దీని ప్రభావం విద్యార్థుల యొక్క విద్యా బోధన మీద ప్రభావం చూపి ప్రభుత్వ కళాశాల అడ్మిషన్లు తగ్గే పరిస్థితి కనుక కదిరి లో ఉన్నటువంటి ప్రభుత్వ బాలుర మరియు బాలికల జూనియర్ కళాశాలలో కన్వెన్షన్ మరియు బదిలీ అయినటువంటి అధ్యాపక పోస్టులను యధావిధిగా కొనసాగించాలని తెలియజేస్తున్నామన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఫయాజ్,ఫారుక్, గణేష్,నవీన్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల్లో ఉన్న ప్రతిభను వెలికితీద్దాం

**అన్ని రంగాల్లో రాణిస్తున్న దివ్యాంగ విద్యార్థులను ప్రోత్సాహిద్దాం**

**చేయుతనిస్తున్న కూటమి ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి చంద్రబాబు కు ప్రత్యేక ధన్యవాదాలు**

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**




కొత్త చెరువు,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 08:-విభిన్న ప్రతిబావంతుల్లో ఉన్న ప్రతిభను వెలుగులోకి తీసుకొద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. సత్యసాయిజిల్లా విద్యా శాఖ సమగ్ర శిక్ష సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కొత్త చెరువు మండల కేంద్రంలోని సత్యసాయి బాబా భజన మందిరంలో దివ్యంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం లో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కల్సి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ,మంత్రి నారా లోకేష్ సహాయ సహకారాలతో విభిన్న ప్రతిభావంతులకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు నడుస్తున్నాయని గుర్తు చేశారు. అలాగే విభిన్న ప్రతిభావంతులకు ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారికి రావాల్సిన పాత బకాయిలు సుమారు రూ.54 లక్షల 24 వేలు మంజూరు చేసినట్లు తెలిపారు.విభిన్న ప్రతిభావంతులు ఆయన విద్యార్థుల్లో మంచి నైపుణ్యం ఉందని అలాంటివారు వివిధ రంగాల్లో రాణిస్తారని వారికి ప్రోత్సాహం ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.దివ్యాంగ పిల్లలు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారిలో ప్రతిభకు కొదవలేదని పేర్కొన్నారు.విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు తల్లిదండ్రులకు చేయూతను అందిస్తున్న సర్వ శిక్ష అభియాన్ అధికారులకు వారి ఉపాధ్యాయ బృందానికి కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విభిన్న ప్రతిభావంతులకు చేయూతనందిస్తూ అన్ని విధాలుగా అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి ఒక్కరికి విద్య ఎంతో అవసరం అన్నారు.మన తలరాతను మార్చేది విద్య తోనే సాధ్యమన్నారు.ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని వివిధ రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు.అనంతరం సుమారు 227 మంది విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిళ్లు,వీల్ చైర్లు,వినికిడి యంత్రాలు,రో లెటర్లు బ్రైయిలి కిట్స్ ఉపకరణాలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,విద్యాశాఖ అధికారి కిష్టప్ప,చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ అధికారి దేవరాజ్,ఆనంద్ అరుణ లలిత కొత్తచెరువు పట్టణ టిడిపి కన్వీనర్ వలిపి శ్రీనివాసులు,మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ,టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ,మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో



(డా.బి. ఆర్.అంబేద్కర్ గురుకులాలు ) 2025-26 విద్యా సంత్సరానికి లి5వ తరగతి మరియు ఇంటర్ మొదటి సం. ప్రవేశాల కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్ష ఏప్రిల్-13 వ తేదీ అనగా ఆదివారం జరుగుతుంది.. ఏప్రిల్-13 వ తేదీ (ఆదివారం) ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 5 వ తరగతి విద్యార్థులకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి 4.30 గంటల వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడును. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్ టికెట్స్ ను క్రింది వెబ్సైటు నుండి పొందగలరు.హాల్ టికెట్ మరియు ఏదైనా ఒక గుర్తింపు కార్డు (ఉదా:ఆధార్ కార్డు) తో పరిక్ష కు హాజరు కాగలరు. %https://apbragcet.apcfss.in/ ఇట్లు ప్రిన్సిపాల్ వనపాల్ రెడ్డిడా. బి. ఆర్. అంబేద్కర్ గురుకులం కారంపూడి



## మంచినీటి చలివేంద్రం నీ ఏర్పాటు చేసిన కూటమి నాయకులు.

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 8.

మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణ ప్రజలకు ఎండ తీవ్రత దృష్ట్యా వారి దాహార్తిని తీర్చడం కొరకు రైల్వే ట్రాక్ రిక్వెస్ట్ బస్ స్టాప్ వద్ద తెలుగు యువత మాజీ అధ్యక్షులు షేక్ మోషన్ ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్ర ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహ రావు, టిడిపి పార్టీ నాయకులు కేశవరెడ్డి, రాంబాబు, షేక్ నాగూర్, జనసేన నాయకులు లాలా, మరియు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.




## ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్ట్ అండ్ ఆర్గనైజేషన్ పల్నాడు జిల్లా ఈసీ మెంబర్గా రమావతి వెంకటేశ్వర్లు నాయక్ గండిగనుమల

ఏ.పి. వినియోగదారుల హక్కుల పరిరక్షణా సంస్థ ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ కార్యవర్గ సమావేశం. సోమవారం నరసరావుపేట పట్టణం లో ఎల్.బి. కూరగాయల మార్కెట్ వద్ద గల పిల్లి నాగన్న సత్రం ఫంక్షన్ హాల్ నందు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లి యజ్ఞ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగాను, పలు జిల్లాల పరిధిలో నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా వినియోగదారుల హక్కుల పరిరక్షణా సంస్థ ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ %ఙ% ఆర్గనైజేషన్, పల్నాడు జిల్లా ఈసీ మెంబర్గా రమావతి వెంకటేశ్వర్లు నాయక్ గండిగనుమల ఎన్నికయ్యారు. ఆర్గనైజేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ పిల్లి.యజ్ఞ నారాయణ చేతుల మీదుగా వెంకటేశ్వర్లు నాయక్ అపాయింట్మెంట్ లెటర్ అండ్ ఐడి కార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ పల్నాడు జిల్లా వ్యాప్తంగా వినియోగదారుల సమస్యలను పరిష్కారానికి ప్రతి నియోజకవర్గంలో తన వంతుగా కృషి చేస్తానని అలాగే పల్నాడు జిల్లా వ్యాప్తంగా వినియోగదారులు సమస్యలు ఏదైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు....సంప్రదించవలసిన ఫోన్ నెంబర్. .8106165261




## అమరావతికి ప్రవేశ మార్గం ఏర్పాటుకు ప్రభుత్వం ప్లాన్.

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 8.

విజయవాడ హైదరాబాద్ మార్గంలో అమరావతికి ఒక గొప్ప ప్రవేశ మార్గానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్లాన్ చేస్తుంది. ఇది మూలపాడు నుండి ప్రారంభమై రాయపూడి కి అనుసంధానించే కృష్ణ నదిపై నిర్మిస్తున్న 4. కి. మీ. ఐకాన్ వంతెనలో భాగంగా ఉంటుంది. డి పి ఆర్ కోసం టెండర్లను ఆహ్వానించడంతో ప్రణాళికలు అమలులో ఉన్నాయి.



## జి వి యం సి కార్మికుల్లో ఆందోళన కలిగిస్తున్న అప్కాస్ వార్తలు

జనసముద్రం న్యూస్,గాజువాక,విశాఖపట్నం,ఏప్రిల్8

జివిఎంసి కాంట్రాక్ట్/ఔట్ సోర్సింగ్ కార్మికుల ఆప్కాస్ సంస్థలో మార్పులపై వస్తున్నా పత్రిక ప్రింట్ అండ్ మీడియా వార్తలు కార్మికుల్లో ఆందోళన పెంచుతున్నాయని ఈనెల 10వ తేదీన మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్. పి. నారాయణ కు జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం వ్రాసి సంతకాలు సేకరణ చేసి అందజేస్తున్నట్లు గాజువాక జోన్ కమిటీ గొలగాని అప్పారావు (జనరల్ సెక్రెటరీ)70, 87 ,88, వ వార్డు పారిశుద్ధ్యం కార్మికుల జనరల్ బాడీ సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ, గత సంవత్సరం 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలు రిటైర్మెంట్ బెనిఫిట్, దహన సంస్కారాల ఖర్చుల పెంపు, మహిళా కార్మికులకు క్యాజువల్ లీవులు పెంపు, ఎక్స్ గ్రేషియా సాధారణ మరణంకు 2 లక్షలు, యాక్సిడెంట్ వల్ల, మరణిస్తే ఏడు లక్షలు చెల్లించాలని డిమాండ్స్ కు సంబంధించి జీవోలు విడుదల చేయాలన్నారు. డైలీ వేజ్ కార్మికులకు 10 నెలల నుండి జీతాలు చెల్లించలేదు. ఇతర సెక్షన్లు పనిచేస్తున్న ఆప్కాస్ పారిశుద్ధ్యం కార్మికులనుజివిఎంసి వార్డులకు పంపించాలని. డెత్, లాంగ్ అబ్సెంట్, మరియు రిటైర్మెంట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల ఖాళీలను భర్తీ చేయాలని సేఫ్టీ పరికరాలు, పనిముట్లు ఇవ్వాలని అన్నారు. నడిపిల్లి రాజు, సత్యవతి, నక్క నాగరాజు, రాము అరుణ, బాలరాజు, సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.



## యువికా 2025 కు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి.

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 8.

విజయపురిసౌత్ యంగ్ సెంటిస్ట్ ప్రోగ్రామ్ అంతరిక్ష పరిశోధనాకు ఎంపిక అయిన పి.వెంకట నాగార్జున.పాఠశాలలలో విద్యార్థుల కోసం యంగ్ సెంటిస్ట్ ప్రోగ్రామ్ (యువికా) పేరుతో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) యువికా-2025 కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది.ఇందులో భాగంగానే భారత దేశం నుండి 350 మంది విద్యారులను ఎంపిక చేశారు. కాగా మన ఆంధ్ర ప్రదేశ్ నుండి పది మంది విద్యార్థులు ఎంపిక కాగా అందులో విజయపురిసౌత్ ప్రభుత్వ ఉన్నత - పాఠశాల, విద్యార్థి పి. వెంకట నాగార్జున ఎంపిక అయ్యాడు.పల్నాడు జిల్లా నుండి ఒకే విద్యార్థి ఎంపిక అవడం పట్ల పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు మరియు విద్యాశాఖాధికారిణి చంద్రకళ అభినందించారు. ఎంపిక అయిన విద్యార్థులకు తిరుపతి జిల్లాలోని సుళ్ళూరు పేట లో ఉన్న సతీష్ థావన్ స్పేస్ సెంటర్ మరియు భారతదేశంలోని వివిధ స్పేస్ సెంటర్ల లో మే 19 నుండి మే 30 వరకు అంతరిక్ష పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన సదస్సు కల్పిస్తారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైన్సు పై ఆసక్తి కలిగించడమే దీని ప్రధాన ఉద్దేశం. విజయపురిసౌత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థి పి.వెంకటకృష్ణ



## రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన జూలకంటి .

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 8.మాచర్ల పట్టణం లో 18-4-2025 తేదిన మాచర్ల నియోజక వర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి జన్మదినం సందర్భగా ఈ రోజు ఎస్ కే బి ఆర్ కాలేజ్ గ్రౌండ్ లో రాష్ట్ర స్థాయిలో టోర్లమెంట్ ను మాచర్ల నియోజక వర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తో పాటుజూలకంటి అక్కి రెడ్డి మాచర్ల పట్టణ టీడీపి అధ్యక్షులు కొమెర దుర్గారావు ,మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి ,మున్నా రాంబాబు ,కొమెర శివా ,బండ్ల బ్రహ్మం ,గొట్టిపాల మధు షేక్ అన్వర్కొమర లాల కృష్ణ శశి భూషణ్ బుల్లి రెడ్డి చంటి కొమెర అనంతరాములు టీడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరు కలసి పాల్గొని ప్రారంభించారు.

# స్వయం శక్తితో మహిళలు స్వయం ఉపాధి పొందాలి.

**కూటమి ప్రభుత్వం కల్పించిన ఉచిత కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి**

**నల్లమాడ,ఓడి చెరువు,ఆమడగూరు లో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



పుట్టపర్తి, జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 08:-స్వయం శక్తితో మహిళలు స్వయం ఉపాధి పొందాలని పుట్టపర్తి నియోజ కవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మహిళలకు పిలుపుని చ్చారు. నియోజకవర్గంలోని నల్ల మాడ,ఓడిచెరువు, అమడ గూరు మండల కేంద్రాల్లో ఏపీ బీసీ కార్పొరేషన్ ఆర్థిక సహాయంతో మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే స్వయం ఉపాధి ఎంతో అవసరం అన్నారు.కుటుంబ పోషణ జరగాలంటే మహిళల పాత్ర ఎంతో కీలకం అన్నారు. ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో కల్పించిన ఉచిత కుట్టు శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత తోనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ దేశం,రాష్ట్రం పురోగ భివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ఆనాటి ముఖ్యమంత్రిగా అన్న నందమూరి తారకరామారావు హయంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్,అడ బిడ్డలకు ఆస్తి హక్కు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందని అన్నారు. అదే బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పయనిస్తున్నా రని పేర్కొన్నారు.పుట్టపర్తి నియోజకవర్గం లో మహిళలకు ఉపాధి పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం తరపున కృషి చేస్తామని తెలిపారు.పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ మాట్లాడుతూ, మహిళలు సొంత కాళ్లపై నిలబడడానికి ఇలాంటి ఉచిత కుట్టు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ప్రతి మహిళ ప్రభుత్వం కల్పించిన 90 రోజులపాటు ఉచిత శిక్షణను సద్విని యోగం చేసుకొని ఉపాధి పొందాలని సూచించారు. భవిష్యత్తు లో ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేసే దిశగా ప్రతి మహిళ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.నల్లమాడ మండలం చారుపల్లి లో ఇటీవల మృతి చెందిన కిష్టప్ప కుటుం బాన్ని పరామర్శించారు.కిష్టప్ప భార్య నాగమణి, కుమార్తె నందిని కి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధలో ఉన్న ఆ కుటుంబానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు వారితోపాటు నల్లమాడ టిడిపి నాయకులు అన్నం లక్ష్మీనారాయణ శ్రీరాములు చిదాంబర్ రెడ్డి,శివారెడ్డి, మధు,వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.ఓడి చెరువులో గౌనిపల్లికి చెందిన భాస్కర్ కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నల్లమాడ టిడిపి కన్వీనర్ మైలే శివశంకర్,టిడిపి సీనియర్ నాయకులు దొందికోట కేశవరెడ్డి,రమణ,సలాం ఖాన్, అబ్బాస్ ఖాన్,ఓడి చెరువు మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి,టీడీపీ సీనియర్ నాయకులు తుమ్మల మహబూబ్ బాషా,ఎంపీటీసీ శ్రీనివాసులు,సర్పంచ్ శంకర్ రెడ్డి, నిజాం,ఓబుల్ రెడ్డి,పీట్ల సుధాకర్,లక్ష్మీనారాయణ రెడ్డి, జౌళి బాబా,కంచి సురేష్, ఘంటా శ్రీనివాస్,సుధాకర్ రెడ్డి, అంజినప్ప బోయపల్లి శివారెడ్డి ,సుధాకర్,అమడ గూరు మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, కృష్ణమూర్తి, కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మరియు మోడీ ఆర్థిక దుష్ట పాలనపై మరియు మతోన్మాద విధానాలు విడనాడాలి.

**ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపై సమరసిల పోరాటాలకు సిద్ధం కండి : సిపిఐ నాయకులు పిలుపు**







జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 8, రొంపిచర్ల., పల్నాడు జిల్లా.దేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం17వరోజు పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం లోని విప్పరపల్లిలో ప్రచార ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మరియు ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల విడనాడాలని ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజా వ్యతిరేక విధానాల్ని పాల్పడుతుందని అదేవిధంగా కార్పొరేట్ శక్తులకి నరేంద్ర మోడీ ఊడిగం చేస్తూ రాయితీలు కల్పిస్తూ సామాన్య సామాన్య మధ్యతరగతి ప్రజల పైన పెనుభారాలు మోపుతూ విద్య, వైద్యం పేదలకు అందుబాటులో లేకుండా చేస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మార్చి 23 నుండి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని యావన్మంది ప్రజలు, రైతులు, కార్మికులు సిపిఐ చేసే పోరాటాల్లో భాగస్వామ్యులై ప్రజా కంటకుల పైన పోరాటం నిర్వహించాలని వారు అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ నరసరావుపేట పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ ,సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, మధు, పి హుస్సేన్, మన్యం ఆంజనేయులు, మోహన్చిన్న, సైదా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యాక్స్ కేర్ క్లినిక్ వారి ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ఎస్సై శ్రీకాంత్ రెడ్డి.

**పోలీసు వారి ఆరోగ్య పరిరక్షణ అందరి బాధ్యత డాక్టర్ లలితా రాణి..**

**మ్యాక్స్ కేర్ క్లినిక్ నిర్వాహకులను అభినందించిన ఎస్సై శ్రీకాంత్ రెడ్డి.**



దామరచర్ల మండలం.ఏప్రిల్ 8.(జనసముద్రం న్యూస్):

కార్పొరేట్ వైద్యాన్ని ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు చేరువ చేసేందుకు మ్యాక్స్ కేర్ క్లినిక్ వారి ఆలోచన విధానం గొప్పదని ప్రజలు ఆరోగ్య పరిరక్షణ కోసం మాక్స్ కేర్ క్లినిక్ వారి ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి,డాక్టర్ లలితా రాణి అన్నారు,మ్యాక్స్ కేర్ క్లినిక్ నిర్వాహకులు ప్రోపరేటర్ సైదావలి ఆధ్వర్యంలో మండల పరిధిలోని వాడపల్లి పోలీస్ స్టేషన్ లో మ్యాక్స్ కేర్ క్లినిక్ ఉచిత వైద్య శిబిరంను ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు,అనంతరం డాక్టర్ ఎం లలితా రాణి పోలీస్ స్టేషన్ లోని పోలీస్ సిబ్బందికి బీపీ,షుగర్,రక్త పరీక్షలు మరియు ఈసీజీ పరీక్షలను చేశారు,ఇట్టి సందర్భంగా డాక్టర్ లలితా రాణి మాట్లాడుతూ నిత్యం ప్రజలను శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజల కోసం పనిచేస్తున్న పోలీసు వారి ఆరోగ్యాన్ని పరిరక్షించే బాధ్యత మన అందరిపై ఉన్నదని అందులో భాగంగా ఈ ఉచిత వైద్య శిబిరమును వాడపల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు,ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మ్యాక్స్ కేర్ క్లినిక్ హాస్పిటల్ వారు ఈ విధంగా మెగా వైద్య ఉచిత శిబిరాలను ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని ప్రస్తుత సమాజంలో ఆరోగ్యం పై అశ్రద్ధ చేస్తు యువత పెడదారి పడుతున్నారని మంచి అలవాటులను అలవర్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం కార్పొరేట్ హాస్పిటల్ వారు మరింతగా కృషి చేయాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు మ్యాక్స్ కేర్ క్లినిక్ అడ్మినిస్ట్రేటర్ ప్రణీత్,ల్యాబ్ టెక్నీషియన్ సాయి, జ్యోతి,రేణుక తదితరులు పాల్గొన్నారు.

## హెల్ది , వెల్ది ,హ్యాపీ పై రిపోర్ట్ ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి.

పల్నాటి బ్యూరో జనసంద్రం న్యూస్, ఏప్రిల్ 8.హెల్దీ , వెల్దీ,హ్యాపీ ఏపీ సాధనకే ఈ ప్రయత్నం.. జిల్లాల వారీ హెల్త్ రిపోర్ట్ లపై ఇచ్చిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ లో సీఎం చంద్రబాబు. - ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకున్నాకే మళ్ళీ ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళతా.." మన ఇల్లు- మన లోకేష్" కార్యక్రమంలో పేదలకు ఇంటి పట్టాలు అందజేస్తూ వ్యాఖ్యానించిన ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్. - గేట్స్ ఫౌండేషన్, ఐఐటి సహా వివిధ రంగాల నిపుణులతో సుపరిపాలనపై ప్రత్యేక సలహా మండలి.. అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు. ఆర్థిక అభివృద్ధి రేటులో దేశంలో రెండో స్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్.. అధికారులను ప్రశంసిస్తూ అరకు కాఫీ గిఫ్ట్ ప్యాక్ లు అందజేసిన సీఎం చంద్రబాబు. అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వారంగాన్ని ఆదుకుంటాం.. ఆక్వారంగ భాగస్వాములకు భరోసా ఇచ్చిన సీఎం చంద్రబాబు.



## శ్రీరామకృష్ణ సేవా సమితి వృద్ధాశ్రమంలో కొనసాగుతున్న పాలిటెక్నిక్ కోచింగ్

జనసముద్రంన్యూస్ , ఏప్రిల్ 8, మాచర్ల. పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో మాచర్ల శ్రీశైలం రోడ్ లో గల స్వామి వివేకానంద సేవాశ్రమంలో ఉచిత పాలిటెక్నిక్, ఏపీఆర్జేసీ, మరియు స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ నిర్విరామంగా కొనసాగుతోంది. మరిన్ని వివరములకు మెట్టు గోవిందరెడ్డి సెల్ నెంబర్ 944000 6813, 934616 2835 నెంబర్ లను సంప్రదించగలరు.



## పెదనందిపాడు పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ :- సతీష్ కుమార్

పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 8.గుంటూరు జిల్లా పత్తిపాడు నియోజవర్గం పెదనందిపాడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ మంగళవారం జిల్లా ఎస్పి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీలో భాగంగా సిబ్బంది యొక్క పనితీరు మరియు రికార్డులను పరిశీలించారు. మండల కేంద్రంలో అల్లర్లు జరిగే గ్రామాలను గుర్తించి ఆ గ్రామాల్లో ఉన్న వారిపై రౌడీషీట్ ఓపెన్ చేసి అల్లర్లకు అడ్డుకట్ట వేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

నల్లమడ రైతు సంఘం నీటి కోసం ఉద్యమం చేసిన నాడు అక్రమ కేసులు పెట్టడం జరిగినదని వాటిపై ప్రభుత్వం అటువంటి చర్య చేపట్టనున్నట్లు జర్నలిస్టు అడగగా త్వరలో రైతులపై ఉన్న కేసులు అన్నిటిని తీసివేసేందుకు కోర్టుకు తగు పత్రాలు సమర్పించామని కోర్టు నుంచి ఆర్డర్స్ వచ్చిన మరుక్షణమే కేసులు తొలగించేందుకు సిద్ధంగా ఉన్నామని రైతులపై కేసులు తొలగించే విధంగానే ప్రభుత్వం ముందుకు కొనసాగుతుందని తెలిపారు.



## సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు వల్ల విద్యుత్తుకు అంతరాయం

జన సముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి

విద్యుత్ శాఖ అధికారి నాగూర్ షరీఫ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విద్యుత్ ఏఈ మాట్లాడుతూ సబ్ స్టేషన్ లో బ్రేకర్స్ మరమ్మత్తులు నిమిత్తం సబ్ స్టేషన్ కింద ఉన్న గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ వినియోగదారులకు సప్లై నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ అంతరాయానికి మేము చింతిస్తున్నట్లు అన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా కోరుతున్నాను



## వెల్దుర్తి లో నేడు జరుగనున్న ఎమ్మెల్యే ప్రజాదర్బార్

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 8, వెల్దుర్తి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి క్యాంపు కార్యాలయంలో నేడు అనగా బుధవారం జరుగనుంది. కావున నియోజకవర్గం లోని మండలాల ప్రజలు తమ సమస్యల్ని అర్జీల రూపంలో ఎమ్మెల్యే దృష్టి కి తీసుకెళ్ళి పరిష్కరించుకోగలరు. గమనిక.. సమస్యకు సంబంధించిన అర్జీతోపాటు ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు జిరాక్స్ ఖచ్చితంగా ఉండాలి.




## ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ నరహరి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు..

దామరచర్ల మండలం.ఏప్రిల్ 8.(జనసముద్రం న్యూస్):విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ పోతురాజు నరహరి అన్నారు,మండల పరిధిలోని బోత్తలపాలెంలో గల తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ పోతురాజు నరహరి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సును నిర్వహించారు,ఇట్టి కార్యక్రమానికి మండల కేంద్రంలో గల ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ ఎస్ రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఆర్థిక విషయాలపై అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ విధిగా తమ ఆదాయంలో కొంత భాగం బ్యాంకులలో పొదుపు చేసుకొనే అలవాటు చేసుకోవాలని ప్రభుత్వ బ్యాంకులు ప్రజలకు దగ్గర ఉండాలనే నిబంధనలతో ప్రతి మేనేజర్ గ్రామపంచాయతీలో సి ఎస్ పి సెంటర్లను ఏర్పాటు చేసి ప్రజలలో పొదుపులు ప్రోత్సహించడం జరుగుతుందని సి ఎస్ పి సెంటర్లలో అర్హత కలిగిన ప్రతి ఆడపిల్లలు సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలను ఉపయోగించుకోవాలని అన్నారు,అదేవిధంగా ఆర్ బి ఐ ఏరియా కోఆర్డినేటర్ సంపత్ మాట్లాడుతూ ఎవరైనా ఆన్ లైన్ మోసాలకు గురి అయినట్లయితే వెంటనే 1930 డయల్ నెంబర్ కి ఫోన్ చేయాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు,ప్రిన్సిపాల్ పోతురాజు నరహరి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే ఆర్థిక విషయాల పట్ల క్రమశిక్షణ పాటించినట్లయితే భవిష్యత్తులో వివిధ అవకాశాలను కలిగి ఉన్నతమైన శిఖరాలకు చేరుకుంటారని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి లక్ష్మణ్ రావు,బాలు, యాదగిరి, రవికాంత్, విద్యాసాగర్, సతీష్,రాంబాబు, శ్రావణ్,సమీనా,సఫియా,రహీం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## క్రీడాస్పర్ధి తోనే ఉన్నత శిఖరాలు

### -ఎమ్మెల్యే జూలకంటి

పల్నాడు బ్యూరో జన సముద్రం, ఏప్రిల్ 8.

యువత క్రీడా స్ఫూర్తితోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. ఏప్రిల్ 18న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి జన్మదినాన్ని పరిష్కరించుకొని, మాచర్ల SKBR కళాశాల గ్రౌండ్ నందు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై, ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాచర్లలో 10 ఎకరాల్లో క్రీడా మైదానాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. అందులో ఇండోర్ స్టేడియం తో పాటు జిమ్, వాకింగ్ ట్రాక్ నిర్మాణాలు చేపట్టేందుకు ఇప్పటికే భూమిని సేకరిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు క్రీడలను ప్రోత్సహిస్తే , మాచర్లలో జాతీయస్థాయి వెయిట్ లిఫ్టర్ నీలం రాజు లాంటివారిని తీర్చిదిద్దోచ్చని చెప్పారు. అనంతరం క్రికెట్ టోర్నీని ప్రారంభించి, మైదానంలో క్రికెట్ బ్యాట్ తో సరదాగా ఆడుతూ.., సేద తీరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాచర్ల పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రవేశ పరీక్ష ఫలితాల్లో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

దామరచర్ల మండలం.ఏప్రిల్ 8.(జనసముద్రం న్యూస్):

విద్యార్థులు క్రమశిక్షణతో పాటు క్రీడలలో మరియు చదువులో మెరుగైన విజయాలు సాధించి తల్లిదండ్రులకు మరియు నియోజకవర్గానికి ఉన్నతమైన పేరును తెచ్చి జీవిత కలలను సహకారం చేసుకోవాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు,దామరచర్ల మండల పరిధిలోని కొండ్రపోల్ గ్రామంలో గల నేతాజీ పాఠశాల విద్యార్థులు ఇటీవల వెలువడిన గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారు, వారికి మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అభినందించారు,అనంతరం మాట్లాడుతూ కొండ్రపోల్ గ్రామానికి చెందిన నేతాజీ పాఠశాల నాలుగవ తరగతి విద్యార్థులు 29 మంది పరీక్ష రాయగా అందులో 23 మంది విద్యార్థులకు మంచి ర్యాంకులు వచ్చి గురుకుల పాఠశాలలలో ప్రవేశాలు పొందడం సంతోషకరంగా ఉందని ఇలాగే మంచి ప్రతిభ కనపరుస్తూ విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలకు చేరాలని కొనియాడారు,అనంతరం నేతాజీ పాఠశాల కరస్పాండెంట్ గుండెబోయిన బిక్షమయ్య యాదవ్ ను శాసనసభ్యులు అభినందించారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్,తాజా మాజీ ఎంపీపీ నందిని రవితేజ నాయక్,ఏఎంసీ



ఎక్స్ చైర్మన్ నామిరెడ్డి మట్టారెడ్డి,గాలం వెంకన్న యాదవ్,బంటు కిరణ్,చల్లా అంజిరెడ్డి,నెత్తి కొప్పుల పాపయ్య,బుర్రి వెంకన్న,తెల్లగొర్ల శ్రీను,బొప్పిడి మల్లారెడ్డి,పరంగి సురేష్,శ్రీను నాయక్,లోకేష్,రాంజీ,హుస్సేన్ మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**ప్రభుత్వ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



చిన్నమండెం, జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 8:-రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గారు రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసి



పేదల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో ఎంతోమంది పేదలు సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారందరికీ ప్రభుత్వం సొంతింటి కల నెరవేర్చడం జరుగుతుందన్నారు. హౌసింగ్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి రూరల్ ప్రాంతంలో మూడు సెంట్లు, మున్సిపాలిటీ పరిధిలో రెండు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి సంబంధించి నాలుగు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో చాలామంది అనర్హులకు పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజమైన అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను స్వీకరించి వారి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.

# ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ ముఖ్య ఉద్దేశం

**మారుమూల గ్రామాలకు కూడా ఆర్టీసీ బస్సు సర్వీసులు**

**రాబోయే నాలుగు సంవత్సరాలలో 2 వేల ఎలక్ట్రిక్ బస్సులు రోడ్లపైకి**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 8:-ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ యొక్క ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని శివాలయం సెంటర్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 12 నూతన ఆర్టీసీ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ యొక్క ముఖ్య ఉద్దేశమని రాబోయే రోజులలో ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని నూతన బస్సులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతంప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని 3, సూపర్ డీలక్స్ లు, 2, అల్ట్రా డీలక్స్ లు, 5, ఎక్స్ప్రెస్ లు, 2, పల్లె వెలుగు బస్సులను ప్రారంభించడం జరిగిందన్నారు. గత ఐదేళ్లలో ఏపీఎస్ ఆర్టీసీ పూర్తిగా నిర్వీర్యం అయిందన్నారు. రాబోయే రోజులలో ఏపీఎస్ఆర్టీసీని పూర్తి ప్రక్షాళన చేసి ప్రయాణికులకు నాణ్యమైన రవాణా సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.మన



జీవనంలో ఆర్టీసీ బస్సు ఒక భాగమని, ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మారుమూల గ్రామాలకు కూడా ఆర్టీసీ బస్సులు వెళ్లడం జరుగుతుందన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో 2000 ఎలక్ట్రిక్ బస్సులు రోడ్లపైకి తెచ్చి ఆర్టీసీ అభివృద్ధికి మరింత కృషి చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సర్వీస్ లు ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ విషయమన్నారు. వచ్చే రెండు మూడు నెలల్లో మరో 300 ఆర్టీసీ నూతన బస్సులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆర్టీసీ కార్మికులకు నైట్ అలవెన్స్ మంజూరు చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులకు ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చు అని మంత్రి తెలిపారు.ప్రజల సంక్షేమం కోరే మంచి ప్రభుత్వానికి మీ అందరి ఆశీస్సులు దీవెనలు ఎల్లవేళలా ఉండాలని మంత్రి కోరారు. ఈ సందర్భంగా వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన బస్సు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బస్సులో కల్పించిన సౌకర్యాలను మంత్రివర్యులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్టీసీ డిపో మేనేజర్ ధనుంజయ, రీజనల్ మేనేజర్ రాము, మదనపల్లె పీలేరు రాజంపేట డిపో మేనేజర్లు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీలు,కబడ్డీ పోటీలకు గెలుపొందిన విజేతలకు మాజీ సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందజేత

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 8 ( ప్యాపిలి )

మండల పరధి లో ఉన్న చంద్రపల్లి గ్రామంలో కోదండరామ స్వామి తిరుణాల సందర్భంగా ప్రతి సంవత్సరం ఆలయ ధర్మ కర్త నారాయణస్వామి గ్రామ పెద్దల సహకారంతో బండలాగుడు పోటీలు మరియు కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలో గెలుపొందిన వారికి గ్రామ మాజీ సర్పంచ్ బెస్త ఆదినారాయణ చేతుల మీదుగా టిడిపి నాయకుల చేతుల మీదుగా బండలాగుడు పోటీలకి మరియు,కబడ్డీ పోటీలొ గెలుపొందిన వారికి ప్రధమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి పత్ర సంతోష్, గ్రామ ప్రజల సహకారంతో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ గుప్తా,మద్దికేర రాము, బి.రామసుబ్బయ్య,బసిరెడ్డి,వైస్ ప్రెసిడెంట్ నాగేంద్ర,ఉప్పలపాటి చంద్ర గ్రామప్రజలు పాల్గొనడం జరిగింది. కార్యక్రమాన్ని గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.





## నిరుపేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న సానీక్ష ఫౌండేషన్

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఏప్రిల్ 8 మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ తండా కు చెందిన ప్రేమలత బి వి ర్ ఐ టి కాలేజీ లో బీటెక్ చదుతున్నది. బీటెక్ కోర్స్ కొనసాగించడానికి కంప్యూటర్ తప్పనిసరిగా కావాలని కాలేజీ యాజమాన్యం చెప్పడం తొ తల్లి తండ్రులను కోరాడంతో ఇప్పించలేని స్థితిలో ఉండడం వలన దిక్కుతోచక పోవడం తో ప్రేమలత సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు డా డి శివ దృష్టి కి తీసుకెళ్ళి ఉన్నత చదువులకు సహకారం అందించండి అని కోరడం తొ వెంటనే స్పందించి అహిల్య ఉమెన్ ఫౌండేషన్ వారి సహకారం తొ సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు ఖాజాపూర్ తండాలో లాప్టాప్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లొ సానీక్ష ఫౌండేషన్అధ్యక్షులుశివ,ఫీల్డ్ఆఫీసర్ రవి,మాజీ స్కూల్ చైర్మన్ సురేష్, రాంచరణ్ పాల్గొన్నారు.



## రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ నూతన కమిటి ఎన్నిక
## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా మిట్టపల్లి సంతోష్ కుమార్



జనసముద్రం రామకృష్ణాపూర్ మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం క్యాతనపల్లి మునిసిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ నంబర్ 332/2022 నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పుర పట్టణంలోని స్థానిక సింగరేణి ఠాగూర్ స్టేడియం ఆవరణంలో విలేఖరులు సమావేశమై కమిటీని ఏకగ్రీవకంగా ఎన్నుకున్నారు. రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా మిట్టపల్లి సంతోష్ కుమార్ న్యూస్ లైన్ తెలంగాణం, ప్రధాన కార్యదర్శిగా ఎరుకల బుచ్చి బాబు సిటికేబుల్, కోశాధికారిగా కూరపాటి శ్రీనివాస్ టుడే టీవీ,ప్రచార కార్యదర్శిగా వేల్పుల కిరణ్ ప్రజా ప్రతిభ, ఉపాధ్యక్షుడిగా ఎర్రవెల్లి శ్రీనివాస్ అక్షర విజేత,సహాయ కార్యదర్శిగా మారేపల్లి సాయి కుమార్ ఆర్టి ఐ ఎక్స్ ప్రెస్,కమిటీ సభ్యులుగా పిల్లి రవికిరణ్,డోలకల సంతోష్ కుమార్, గంజి సతీష్,బద్రి సంతోష్ కుమార్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మిట్టపల్లి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏర్పాటు కావడం సంతోషకరమని అధ్యక్షునిగా తనను రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మొత్తం కార్యవర్గానికి, విలేఖరులకు ధన్యవాదాలు తెలిపారు.జర్నలిస్టుల ఐక్యత కొరకు ప్రతి వర్కింగ్ జర్నలిస్ట్ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ పరంగా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా స్థానిక నాయకులకు నాయకులు, అధికారులు సహకరించాలని కోరారు. అనం తరం రెండు సంవత్సరాలుగా రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ కి జనరల్ సెక్రటరీగా సేవ లందించిన పిల్లి రవికిరణ్ కి ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువాతో సత్కరించి బహుమతి అందజేశారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం ఏప్రిల్ 8 మెదక్ జిల్లా

చిన్న శంకరంపేట మండలం గజగట్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత రేషన్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్, ప్రవీణ్ మహేష్, రేషన్ డీలర్ సంతోష్ దుర్గయ్య పాల్గొన్నారు.



## శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే కుంభం కి ఆహ్వానం

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.08)జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామంలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆహ్వానం పలికిన ఆలయ కమిటీ చైర్మన్ మరియు గ్రామ పెద్దలు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిటిసి మన్నె బాలరాజు,ఆలయ కమిటీ చైర్మన్ ఉడత నవీన్,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు కలకొండ జయప్రకాష్,తల్లం సురేష్,బొర్ర గండయ్య,గంగదారి శంకరయ్య,రంగోళ్ళ సత్యనారాయణ,రంగోళ్ళ వంశీ, రంగోళ్ళ సతీష్,నాశబోయిన సాయి,రంగోళ్ళ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ పేదల వ్యతిరేక విధానాలపై నిర్వహిస్తున్న గ్రామీణ హర్తాళ్ ను జయప్రదం చేయండి

**-వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపు**

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.08)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న గ్రామీణ పేదల వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20 న నిర్వహిస్తున్న " గ్రామీణ హర్తాళ్ " ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు.మంగళవారం రోజున స్థానిక సుందరయ్య భవన్,భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 4 లేబర్ కోడ్స్ అమలు చేయాలనే మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఇప్పటికే కార్మిక సంఘాలు అఖిల భారత సమ్మెకు పిలుపునిచ్చాయని ఈ సమ్మెకు అనుసంధానం చేస్తూ గ్రామీణ హర్తాళ్ కు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు నిచ్చిందని తెలియజేశారు.కార్మిక కోడ్స్ అమలైతె గ్రామీణ పేదలు నయా బానిసలుగా దిగజారి పోతారని అన్నారు.మార్చి 27న కేంద్ర ప్రభుత్వ రూరల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ఉపాధికి రోజు వేతనాలు నిర్ణయిస్తూ రాష్ట్రాలకు ఉత్తర్వులు ఇచ్చిందని కానీ ఉపాధి హామీ చట్టానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం





వేతనాలు నిర్ణయించిందని అన్నారు.చట్టప్రకారం ఆయా రాష్ట్రాల కనీస వేతనాలు కంటే తక్కువ ఉండకూడదని ఉన్న కేంద్ర ప్రభుత్వం కేరళ రాష్ట్రంలో కనీస వేతనం రోజుకు రూ.800 ఉండగా,తెలంగాణ రాష్ట్రంలో అనేక వ్యవసాయక పనులకు 400 పైగ కనీస వేతనం ఉంటుంది.మట్టిపనులకు 500 రోజు వేతనాలు ఉన్నవి.ఉపాధిహామీలో అత్యధికం మట్టి పనులే ఉంటాయని అన్నారు.దీనికి అనుగుణంగా చూస్తే రాష్ట్రంలో ఉపాది హామీలో కనీస కూలి 600 రూపాయలుండాలని అన్నారు.బీజేపీ ప్రభుత్వం వచ్చాక ఉపాధిని బలహీన పరిచే ప్రయత్నం చేస్తోందని,బడ్జెట్ కోతలు,వేల కోట్లు వేతన బకాయిలు,పనులు ఇవ్వకపోవటం, రెండు పూటలా హాజరు,ఆధార్ చెల్లింపులు ,40 శాతం మిటీరియల్ కు అవకాశం కల్పించడం ద్వారా కాంట్రాక్టర్లకు మేలు చేయడం లాంటి చర్యలు చట్ట విరుద్ధం తీసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు.ఉపాధి హామీ చట్టానికి మోదీ ప్రభుత్వంమే పెద్ద శత్రువుగా మారిందని విమర్శించారు. గ్రామీణ ధనిక వర్గం, ఆధిపత్య కులాలు ఉపాధిహామీకి వ్యతిరేకంగా ఉన్నారరని అన్నారు.మోదీ సర్కారు అంటేనే గ్రామీణ ప్రాంతాల్లో ధనిక వర్గం,ఆధిపత్య కులాల కలయికే కాబట్టి వేతనాలు పెంచకుండా బహీనపరిచి ఉపాధి హామీ చట్టం లేకుండా చేయాలని చూస్తున్నారని.ఈ కుట్రలను తిప్పి కొట్టడానికి మే 20న గ్రామీణ హర్తాళ్ లు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు.ఈ సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య ,గంగాదేవి సైదులు,రాచకొండ రాములమ్మ,జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య,జిల్లా సహాయ కార్యదర్శులు గుంటోజి శ్రీనివాస్ చారి,కూకుట్ల చొక్కాకుమారి,జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య,కొండపురం యాదగిరి, చింత కాయల నర్సింహ,మానే సాలయ్య,కొమ్ము అంజయ్య, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ ,సిలువేరు ఎల్లయ్య,యాట బాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

**పదవులు ఉన్నా లేకున్నా పట్టణ అభివృద్ధి కోసం ప్రజలకు సేవలు ఎల్లప్పుడూ అందిస్తా**

**-ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.08)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ 10వ వార్డులో నూతనంగా వేస్తున్న సిసి రోడ్డు పనులు పరిశీలించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపల్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడ సిసి రోడ్డు లేక వర్షాలు కాలంలో వరద నీరు పూర్తిగా నిండి అక్కడ ఉన్న ప్రజలకు నడవడానికి కూడా దారి లేకుండా ఉండేదాని ఈ రోజు 10వ వార్డులో సిసి రోడ్డు మన అందరి సహకారంలో గతంలో పాలక వర్గం తీర్మానంతో 10 లక్షల నిధులతో వేసుకోవడం జరుగుతుందని,రానున్న రోజుల్లో ఘట్కేసర్ మున్సిపల్ పట్టణ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలుపుతూ,పదవులు ఉన్న లేకున్నా పట్టణ అభివృద్ధి కోసం ప్రజలకు సేవలు ఎల్లప్పుడూ



అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాలు యాదవ్,మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,నాయకులు శశిధర్,నర్సింహా చారి,డాక్టర్ దయానంద్, నర్సింగ్, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూమి ముమ్మాటికి కోటయ్య సైదులుకే ఏకకంఠంతో నినదించిన గ్రామస్తులు.

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 8 మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీ ఏజెన్సీ ప్రాంతాల్లో భూమి సమస్య అతి తీవ్రమైనదిగా ఉన్నది ఈ ప్రాంతంలో గిరిజన చట్టాలు ఉండటం వల్ల గిరిజనేతలకు సంబంధించి భూములు వాళ్ళ ఆధీనంలో ఉన్నప్పటికీ పట్టాలుగాని కారణంగా ఇదే అదునుగా కొందరు భావించి తాతల ముత్తాతల నాడే అమ్ముకున్న భూములకు మావి అని తిరగబడే సంస్కృతి ఏజెన్సీలో కొనసాగుతున్నది ఈ విషయం లో రాజకీయ పార్టీలు ఇరువర్గాలను కూర్చోబెట్టి రాజీ చేయటం కొనసాగిస్తున్నారు అమ్ముకున్న భూమికి ఇప్పుడు తిరగబడటం ఎలా న్యాయమని ప్రశ్నించడం ఆ భూమి జోలికి పోవద్దని హితువు చెప్పటం కొనసాగుతున్నది అయినప్పటికీ కొందరు అతి ఆశతో అమ్ముకున్న భూమి కోసం తిరగబడుతున్నారు ఇలాంటి సమయంలో గ్రామస్తులు అందరూ న్యాయవైపు ఉండే విధంగా అందరూ ఏకమై గత 60 ఏళ్లుగా సాగులో ఉన్న వ్యక్తికే భూమిపై హక్కు ఉన్నదని దీని జోలికి రావద్దని గ్రామస్తులందరూ ఏకగ్రీవ తీర్మానం తో పాటు ఆ భూమి వద్దకు వద్దకు వెళ్ళి 1963 నుండి సాగులో ఉన్న వ్యక్తికి మద్దతు తెలిపారు బయ్యారం మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన బండి కోటయ్య బండి సైదేలు సర్వేనెంబర్ 153 లో ఐదు ఎకరాల 37 గుంటల భూమి ఉండగా ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు 1963 లో కందిపినేని వెంకటరత్నం నుండి ఈ భూమిని బండి చంద్రయ్య కొనగా వారి వారసులు బండి కోటయ్య బండి సైదులు ఈ భూమిలో మామిడి తోటలు వేశారు దాదాపు 40 ఏళ్ల మామిడి తోట ఉండగా ఏనాడు కూడా ఈ భూమి మాధవి ఏ వ్యక్తి రాలేదు కానీ గత సంవత్సరం నుండి ఈ భూమిపై మాకు హక్కులు ఉన్నాయని విశ్వపతి వెంకటయ్య కుమారుడు నాగేశ్వరరావు ఇబ్బంది ఇబ్బంది పెడుతున్నాడు కోటయ్య సైదేలు నాలుగు ఐదు



సంవత్సరాల క్రితమే మామిడి తోటను పూర్తిగా తొలగించి ఆ ఆ భూమిలో పత్తి పెసర్లు వేయటం కొనసాగిస్తుండగా ఆ పంటను ధ్వంసం చేయటం కొనసాగిస్తున్నారు గిరిజన చట్టాల వల్ల గిరిజన ఇతరులకు పట్టా కావడం అనేది కొంత ఇబ్బందికరంగా ఉంది 1963 లో కొనుగోలు చేసినప్పటికీ కోటయ్య సైదులు పట్టాలు చేయించుకోలేదు దీనిని ఆసరా చేసుకుని నాగేశ్వరరావు తప్పుడు పద్ధతుల్లో ఈ భూమిపై కన్నేశాడు రెవెన్యూ అధికారులపై కూడా ఒత్తిడి వేస్తున్నాడు ప్రస్తుతం కోర్టులోనే ఉంది ఇది ఇలా ఉండగా గ్రామాలలో వాస్తవ విషయాలు ప్రజలందరికీ తెలుస్తాయి గత 60 ,70 సంవత్సరాలుగా గ్రామాల్లో ఉన్నటువంటి గ్రామస్తులందరూ ఈ భూమికి సంబంధించి ఏకాయప్రాయంతో ఉన్నారు ఈ భూమిపై సర్వహక్కులు బండి కోటయ్య బండి సైదేలకే ఉన్నాయని ఎందుకంటే 63 నుండి వారి తాతల తండ్రుల నుండి వంశపారంపర్యంగా ఈ భూమిని సాగు చేసుకుంటున్నారని అందుకు తామే సజీవ సాక్ష్యం అని ఇలాంటి భూమిపై భూమి మాదాన్ని ఈ గ్రామాల్లో లేనటువంటి వ్యక్తి వచ్చి తిరగబడటం అనేది న్యాయం కాదని ఈ విషయంలో తామంతా కోటయ్య సైదులుకే మద్దతిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు ఈ విధానం కనుక కొనసాగితే ఏజెన్సీ ప్రాంతాల్లో జీవిస్తున్న గిజనేతరులు తమ భూములను వదులుకోవాలని పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు గిరిజన చట్టాలు రాకముందు కొనుగోలు చేసిన భూలపై కూడా ఇలా తిరగబడితే ఎలా అని ప్రశ్నించారు కోటయ్య సైదులకు మద్దతుగా గంధం పెల్లి కొత్తపేట గ్రామాలకు చెందిన గిరిజనులు గిరిజనేతరులు కుల సంఘాలు ముందుకు వచ్చి తామంతా మీకు అండగా ఉంటామని ఈ భూమి విషయంలో ఎవరు వచ్చినా భయపడాల్సిన పనిలేదని ఈ భూమి ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోమని ఈ విషయంలో భూమి నాది అని అక్రమ పద్ధతుల్లో ముందుకు వస్తున్న విశ్వపతి వెంకటనారాయణ తన మనసు మార్చుకుని గ్రామస్తులకు మద్దతుగా ఉండాలని అదేవిధంగా 1963 నుండి సాగులో ఉన్న కోటయ్య సైదేలకే ఆ భూమిని వదిలివేయాలని కోరారు ఈ భూమి సేవలో ఇతర పార్టీల సంబంధించిన వారు గానీ వెంకటనారాయణ మద్దతుగా ఉన్నవారు గానీ నేరుగా గ్రామానికి రావాలని బహిరంగ విచారణ జరిపించాలని ఈ విచారణలో భూమికి సంబంధించి గత అనేక సంవత్సరాలుగా ఎవరి ఆధీనంలో ఉందో ఎవరు సాగు చేస్తున్నారో అనే విషయాలపై బహిరంగ విచారణ చేపడితే నిజాలు వెలుగులోకి వస్తాయి ఒకవేళ విచారణలో వెంకటనారాయణ సాగులో ఉండి ఉంటే వెంకటనారాయణకే చెందుతుంది అలా కాకుండా కోటయ్య సైదులు భూమిని సాగు చేసుకుని ఉంటూ పంటలు పండించుకుంటుంటే ఆ ఆ విషయాలకు సంబంధించి కూడా విచారణలో వీరిద్దం తేలితే వీరికే చెందుతుంది ఈ విషయంలో బహిరంగ విచారణ జరిపి తీర్చడమే చేపట్టాలని అలా కాకుండా అడ్డదారిలో వచ్చి ఇబ్బంది పెడతామంటే గ్రామం చూస్తూ ఊరుకోదని న్యాయం ఎటువైపు ఉంటే దానివైపే గ్రామ ఉంటుందని వారికి తమ మద్దతు ఉంటుందని తేల్చి చెప్పారు.



## సన్నబియ్యం పంపిణీ చేసిన జర్పుల లక్ష్మి,బద్దెల శ్రీను

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 08: డిండి :-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా(గుండ్లపల్లి) డిండి మండల పరిధిలోని ప్రతాప్ నగర్ గ్రామపంచాయతీలోని చౌకధరల దుకాణంను మామిడి తోరణాలతో ముస్తాబుచేసి,ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళవారం సన్నబియ్యం పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ సర్పంచ్ జర్పుల లక్ష్మి-తిరుపతి మరియు డిండి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ విచ్చేసి లబ్ధిదారులకు సన్నబియం అందించటం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సన్నబియ్యం పథకం పేదలకు వరం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో రాష్ట్రంలో పేదలకు సన్నబియ్యం పథకం అమలు జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శిరీష,గ్రామ మాజీ ఉప సర్పంచ్ అర్జునయ్య,మధుసూదన్ రెడ్డి,బిచ్చాలు,లాలు నాయక్, రెడ్యా నాయక్,బద్దు నాయక్, బాలకృష్ణ,చంద్రశేఖర్,పాత్కూలమల్లేష్,లోక్య,సంతోష,బహుగునా సత్తయ్య,కిషన్, గోపాల్, హర్యా,మధు, సోషల్ మీడియా మండల కో-ఆర్డినేటర్ గణేష్ డీలర్ పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.08)

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణం సింగన్నగూడెంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంతరావు,అధికారులు పరిశీలించారు.ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇళ్లన్నీ అసంపూర్తిగా ఉన్నాయన్నారు.డోర్లు,కిటికీలు లేవని అద్దాలు పగిలి ఉన్నాయని అన్నారు.ఇక్కడ 444 ఇళ్లు ఉన్నాయని,వాటి బాగుకోసం మంత్రితో మాట్లాడి 2.55 కోట్ల రూపాయలు మంజూరు చేయించామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ,టీపీసీసీ డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ,మాజీ మున్సిపల్ చైర్మన్ లు పోతంశెట్టి వెంకటేశ్వర్లు,బర్రె జహంగీర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ బెండ శ్రీకాంత్,మాజీ కౌన్సిలర్ లాతీక్ అహ్మద్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్

బుధవారం 09,ఏప్రిల్,2025

## జంపాల పిచ్చయ్య మరణం నాయి బ్రాహ్మణ సమాజానికి తీరని లోటు



మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 8

మహాబూబబాద్ జిల్లా బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన జంపాల పిచ్చయ్య సంతాప సభకు ఉల్లెందుల. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా, తొలుత వారి చిత్రపటానికి రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి మంగపతిరావు పూలమాల సమర్పించారు. వారి కుటుంబ సభ్యులు జంపాల యాకయ్య, సోమయ్య, జగన్ లను ఓదార్చి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ జంపాల విశ్వ మాట్లాడుతూజంపాల. పిచ్చయ్య కులవృత్తి చేసుకుంటూనే తనముగ్గరు కుమారులను ప్రయోజకులుగా తీర్చిదిద్దరమే కాకుండా, ఈ గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందటం అభినందనీయమని, ఇప్పటికీ వారిద్దరి కుమారులు వివిధ ప్రజా సంఘాలతో మమేకమై సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి శ్రీనివాస్ మాట్లాడుతూ జంపాల పిచ్చయ్య కుమారుడు. జంపాల.యాకయ్య జన విజ్ఞాన వేదికలో పర్యావరణ విభాగంలో పని చేస్తున్నారన్నారు.

ఇంకా ఈకార్యక్రమంలోపలువురువక్తలు తానంచర్ల మాజీ సర్పంచ్ కొండూరు వెంకన్న, కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పరిమి నవీన్, పిఎసిఎస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, ఎల్ఐసి నాయకులు మొద్దు వెంకన్న, నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు, ఉల్లెందుల కనకయ్య, సత్యం ,ఉపేందర్, సారంగం ,మల్లయ్య, తోట. కృష్ణ ,గడ్డల శ్రీనివాస్, శ్రీను ,వెంకటాద్రి,ఎర్నాగి. రామ్మూర్తి,జన విజ్ఞాన వేదిక నాయకులు ఆర్ వి ప్రసాద్ రావు ,బండి నరేందర్ రెడ్డి, ఐ నాల.నవీన్, జంపాల చక్రధర్,శ్రీనివాస్ , అడ్వకేట్ జువ్వన్న మల్లేశం తదితరులు పాల్గొనగా. వారి మనవరాలు సంఘవి మాట్లాడిన తీరు అందరినీ కంటతడి పెట్టించింది.ఈ సంతాప సభ కార్యక్రమాన్ని లింగంపల్లి దయానంద్ సమన్వయ పరిచారు.

## ఆర్నకొండ రాగంపేట రోడ్డు మరమ్మత్తులు

- ఆదేశించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- స్పందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
మండల పరిధిలోని ఆర్నకొండ రాగంపేట గ్రామాల మధ్య రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రజలకు రాకపోకలకు తీవ్రస్థాయిలో ఇబ్బందులు ఎదురయ్యాయి గత కొద్ది రోజుల కిందట కురిసిన అకాల వర్షాల వల్ల ఆ గుంతలలో భారీ స్థాయిలో నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు, దీనిని రాగంపేట గ్రామస్తులు వీడియో తీసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకు వాట్సాప్ లో పెట్టారు. దీనిపై ఎమ్మెల్యే తక్షణమే స్పందించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు వెంటనే మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్ స్పందించి తన సొంత ఖర్చులతో ఆర్నకొండ రాగంపేట గ్రామాల మధ్య ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు సుమారుగా 40 ట్రిప్పులకు పైగా మొరాన్ని పోసి ట్రాక్టర్ తో చదును చేయించి మరమ్మత్తులు చేపట్టినందుకు గ్రామస్తులు హర్షం వెలిబుచ్చారు. ప్రజలకుఎలాంటిఇబ్బందులు ఉన్న ఎమ్మెల్యే స్పందించడం అభినందనీయమనిగ్రామస్తులుపేర్కొంటున్నారు
తన సొంత డబ్బులతో మరమ్మత్తులు చేయించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీమహేష్ ను అర్నకొండ రాగంపేట గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈర్ల స్వామి జక్కుల అనిల్ కుమారస్వామి కాంగ్రెస్ యువజన అధ్యక్షులు నల్లల అఖిల్ మామిడి రాజేశం కళ్లెం రవీందర్ రెడ్డి బూస భీమయ్య తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్స్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్న,ఇంకాకృషి చేస్తామన్న ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలకు ధన్యవాదాలు. చిర్రగోని ఉదయ్ ధీర్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 8

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక దోభీ ఘాట్ వెనుక గత రెండు సంవత్సరాల క్రితం 58 మంది జర్నలిస్టుల జిల్లా కలెక్టర్ మంజూరీ చేసిన జర్నలిస్ట్స్ కాలనీ కి తన సీడీఏఫ్ నిధుల నుండి తొమ్మిది లక్షల పై చిలుకు నిధులను విద్యుత్ సౌకర్యం కోసం పనులు ప్రారంభించేందుకు మంజూరీ ఇప్పించి నేడు పనులు ప్రారంభించెందుకు కృషిచేసిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు కు,ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేసిన ,రానున్న రోజుల్లో జర్నలిస్ట్స్ కాలనీ అభివృద్ధి కి కంకణ బద్దున్నయి ఉంటానని, రోడ్లు,డ్రైనేజ్ లు ముఖ్యంగా ఇందిరమ్మ గృహాలు తన పూచీ అంటూ తెలిపిన ఎమ్మెల్యే డా.భూక్య మురళీ నాయక్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన జర్నలిస్ట్స్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు, తెలంగాణా స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్ గౌడ్ ఎన్నో ఏళ్లుగా జర్నలిస్ట్ వృత్తినే పరమావదిగా ఎండ నకా వాననకా ప్రజల మధ్య తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల అభ్యున్నతికితప్పకుండాపాటుపడాలనిఇంకా ఇప్పటివరకూ లబ్ది చేకూరని జర్నలిస్టులకు ఇల్లస్థలాల మంజూరీకి కృషిచేయాలని కోరారు.

## శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు కాంగ్రెస్ నాయకులకు ఆహ్వానం



యాదాద్రి భువనగిరి జిల్లా
(ఏప్రిల్.08) జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలం రాయరావు పేట గ్రామంలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డికి మరియు పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం పలికిన ఆలయ కమిటీ చైర్మన్ మరియు గ్రామ పెద్దలు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మన్నే బాలరాజ్,ఆలయ కమిటీ చైర్మన్ ఉడత నవీన్,ఆలయ కమిటీసభ్యులు,గ్రామపెద్దలుకలకొండ జయప్రకాష్,తల్లం సురేష్,బొర్ర గండయ్య,గంగదారి శంకరయ్య,రంగోళ్ళ సత్యనారాయణ, రంగోళ్ళవంశీ, రంగోళ్ళసతీష్, నాశబోయిన సాయి,రంగోళ్ళ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ అశోక్ ను పరామర్శించిన తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు యండి.షానూర్ బాబా



యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.08)

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు సుక్క అశోక్ ద్వితీయ కుమారుడు సుక్క సాయి ఇటీవల హైదరాబాద్ లో విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందారు.విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మంగళవారం రోజున అశోక్ ఇంటికి వెళ్లి వారిని,కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.నిరుపేద కుటుంబానికి చెందిన జర్నలిస్ట్ అశోక్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసిన బోడ రమేష్ నాయక్

- ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు మహబూబాబాద్
- భూక్య శ్రీను నాయక్ మాజీ పదవ వార్డ్ కౌన్సిలర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 8

మహబూబాబాద్ జిల్లా న్యూఢిల్లీలోని జాతీయ ఎస్టీ కమిషన్ కార్యాలయంలో ఎస్టి కమిషన్లు ఉన్న కేసులకు హియరింగ్ సందర్భంగా ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్, మాజీ వార్డ్ కౌన్సిలర్ భూక్య శ్రీను నాయక్, భూక్య శోభన్ బాబు కలిసి పుష్పగుచ్చం అందజేశారు. కేసు హియరింగ్ సందర్భంగా శనిగపురం శివారు సర్వేనెంబర్ 275 278 279 లలో డాక్టర్ ప్రమోద్ రెడ్డి తోపాటు మరి కొంతమంది అక్రమంగా తప్పుడు ధ్రువపత్రాలతో దాదాపుగా 25 ఎకరాల భూమిని కబ్జా చేసుకొని రెవెన్యూ డిపార్ట్మెంట్ మున్సిపాలిటీ డిపార్ట్మెంట్లలో డబ్బులతో కొనుగోలు చేసుకుని అక్రమ నిర్మాణాలు బహుళ అంతస్తులు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వంటి నిర్మాణాలు నిర్మిస్తున్నారు. వారికి ఉండబడిన డాక్యుమెంట్లను పరిశీలించి భూక్య శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులకు వారసత్వంగా వస్తున్న భూములను పట్టదారూపాసు బుక్కులు ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కి 15 రోజులలోగా పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా మహబూబాబాద్ లోని మెడికల్ కాలేజ్ భూ నిరాశ్రయులైన బాబు నాయక్ తండ మరియు పాంక్రియా తండా పేద రైతు కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రావలసిన నష్టపరిహారం ఇప్పించాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా వి ఎస్ లక్ష్మీపురం గ్రామ హజారియా తండా కు చెందిన 10 లంబాడి కుటుంబాలకు ఐటిడిఏ ఏటూరునాగారం ద్వారా వచ్చిన భూములపై సమగ్ర విచారణ జరిపించి ఐటీడీఏ డిపార్ట్మెంట్ వారు కొనుగోలు చేసిన భూములను వెంటనే పేద గిరిజన లంబాడి కుటుంబాలకు కేటాయించి వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గారు సానుకూలంగా స్పందించి అతి త్వరలో మహబూబాబాద్ జిల్లాలో ఉన్నటువంటి జాతీయ ఎస్టీ కమీషన్ లో ఉండబడిన కేసులను త్వరగా విచారణ చేసి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని తెలియజేశారు.

## జీవితం జీవించడానికే ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత ఆత్మహత్యలు వద్దు జీవితం ముద్దు సుప్రీం కోర్ట్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాల



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 8

మహబూబాబాద్ జిల్లా జీవితం జీవించడానికే, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాల గౌడ పిలుపునిచ్చారు.

మంగళవారం నాడు న్యూఢిల్లీ,మ్యాక్స్ ముల్లర్ మార్గ్ లోని దేశ్ ముక్ ఆడిటోరియంలో ఆత్మహత్యల నివారణ కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ సామాజిక వేత్త, రూరల్ అగ్రికల్చర్ డెవలప్మెంట్ సొసైటీ అధినేత మదన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో లీగల్లీ వీర్ ఫేమ్ వీర్ రెడ్డి తో కలిసి పాల్గొని ఆత్మహత్యల నివారణ సదస్సుల కరపత్రాలను విడుదల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జస్టిస్ గోపాల గౌడ మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడే ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని తెలిపారు. లీగల్లీ వీర్ చిత్ర కథానాయకుడు వీర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అశోక్ పరికిపండ్ల రెండు తెలుగు రాష్ట్రాలలో గత 25 సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28మందిజీవితాలనుకాపాడటంఅభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాది ప్రకాష్ సింగ్, లీగల్లీ వీర్ చిత్ర హీరోయిన్ లికిత గోయల్ ,ఢిల్లీ యూనివర్సిటీ ఆచార్యులు వసంత్ మిత్ర,డాక్టర్‌రాజేంద్రప్రసాద్,తదితరులుపాల్గొన్నారు.

## జై బాపు - జై భీం - జై సంవిధాన్ కార్యక్రమం రాజ్యాంగం విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ వినూత్న కార్యక్రమం







మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఏప్రిల్.08)జనసముద్రం న్యూస్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపురం సాయి ప్రియ కాలనీలో తుంగతుర్తి రవి కార్యాలయంలో బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో "జై బాపు – జై భీం – జై సంవిధాన్"కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ,డా.బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుని,భారత రాజ్యాంగ పరిరక్షణ పట్ల ప్రతి పౌరుడి యొక్క బాధ్యతను గుర్తుచేశారు.
భారతదేశనిర్మాణంలోవారి పాత్రను కొనియాడుతూ, సామాజికన్యాయం,సమానత్వం,మానవహక్కులపై మాట్లాడారు.పీర్జాదిగూడ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి మాట్లాడుతూ,"భారత రాజ్యాంగం మన హక్కులను కాపాడే శక్తివంతమైన ఆయుధం అందరం దీన్ని గౌరవిస్తూ,ప్రజల్లో సామాజిక స్పృహ పెంచాల్సిన అవసరం ఉంది" అని తెలిపారు.
ఈ కార్యక్రమం గాంధీజీ అహింసా సిద్ధాంతాన్ని, అంబేద్కర్ సామాజిక న్యాయ దృక్పథాన్ని,మరియు రాజ్యాంగంలోనివిలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఒక వేదికగా ఈకార్యక్రమం నిలుస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ డిప్యుటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,కార్పొరేషన్ 1వ డివిజన్ ఇంచార్జి మజర్,2వ డివిజన్ ఇంచార్జ్ (మహిళా అధ్యక్షురాలు)శ్రీలత భద్రు నాయక్,3వ డివిజన్ ఇంచార్జి సుదర్శన్ రెడ్డి,4వ డివిజన్ ఇంచార్జ్ యసారం నగేష్,5వ డివిజన్ ఇంచార్జ్ ముదిగొండ రమేష్,6వ డివిజన్ ఇంచార్జ్ వంగూరి పరమేష్,7వ డివిజన్ ఇంచార్జి మోహన్,9వ డివిజన్ ఇంచార్జ్ జంగా చారి,10వ డివిజన్ ఇంచార్జ్ కవిడె కుమార్,1వ డివిజన్ ఇంచార్జ్ రంజిత్ కుమార్ రెడ్డి,15వ డివిజన్ ఏ బ్లాక్ ఇంచార్జ్ నాగరాజు19వ డివిజన్ ఇంచార్జ్ సోమయ్య,21వ డివిజన్ ఇంచార్జ్ బండిరాళ్ల భాస్కర్,23వ డివిజన్ ఇంచార్జ్ పవన్ గౌడ్ మరియు వెంకటేష్ గౌడ్,అంజమ్మ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారె



జనసముద్రం న్యూస్. అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో డ్వాక్రా మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా ఎస్ సి ఆర్ ఎఫ్ ఋణ సౌకర్యం కల్పించి వారిచే నిర్వహించే వినాయక క్యాంటిన్ ను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిని సందర్శించి ట్రీట్మెంట్ పొందుతున్న రోగులతో మాట్లాడి అందుతున్న వైద్యం గురించి ఆరా తీశారు. ఆసుపత్రి రికార్డులు పరిశీలించి సమాచారం తెలుసుకొని వైద్యులకు పలు సూచనలు చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అసౌకర్యం లేకుండా చూడాలన్నారు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలియజేసారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ , కాంగ్రెస్ నాయకులు, తుమ్మ రాంబాబు. మిండ హరిబాబు. కార్యకర్తలు అభిమానులు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ హమ్మింగ్ బర్డ్ మ్యాథ్ ఒలింపియాడ్ లో మోడల్ స్కూల్ విద్యార్థి వైష్ణవి ప్రతిభ.. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సిల్వర్ మెడల్,సర్టిఫికెట్ అందుకున్న వైష్ణవి..





చిగురుమామిడి: జనసముద్ర న్యూస్ 8:
స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కరీంనగర్,ఆల్ఫోర్స్ ఒలింపియాడ్ పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ లో హమ్మింగ్ బర్డ్ మ్యాథ్ ఒలింపియాడ్ ఫౌండేషనల్ క్లాసెస్ ను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.ఒలింపియాడ్ పరీక్షలో ముల్కనూర్ మోడల్ స్కూల్ కు చెందిన సుందరగిరి గ్రామానికి చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని జీల వైష్ణవి యాదవ్ ప్రతిభ కనబరిచగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థినిని అభినందించి సిల్వర్ మెడల్ ను అందజేశారు. అవార్డు అందుకున్న ముల్కనూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్, గణిత ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, శైలజ,శ్రీకాంత్ లు అభినందించారు.

# వీధికుక్కల సమస్యపై తక్షణ చర్యలు తీసుకున్న మున్సిపల్ కమిషనర్ కి ధన్యవాదాలు

## – తుంగతుర్తి రవి,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.08) జనసముద్రం న్యూస్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇటీవల వీధికుక్కల స్వైర విహారం వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.ముఖ్యంగా స్కూల్‌కి వెళ్తున్న చిన్నారులు,వృద్ధులు,మహిళలు వీధిలో ప్రయాణించే సమయంలో వీధికుక్కల దాడుల భయంకారణంగాతీవ్రఆందోళనకు లోనవుతున్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేసిన మరుసటి రోజే,వారు తక్షణ చర్యలు తీసుకుని డాగ్ క్యాచర్ బృందాన్ని రంగంలోకి దింపడం గమనార్హం.ఈ వేగవంతమైన స్పందన పాలనా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతుంది.సమస్యలపై శీఘ్ర చర్య తీసుకోవడం ద్వారా ప్రజలను కాపాడినట్లవుతుంది.అయితే,

ఈ చర్యలు కేవలం ఒక్క డివిజన్ వరకు మాత్రమే





పరిమితం కాకుండా,కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలోని కాలనీలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వీధికుక్కల సమస్యను పూర్తిగా అదుపులోకి తేవాలని,ఇలాంటి సమస్య కార్పొరేషన్ లో ఎక్కడైనా ఉన్నా మున్సిపల్ ఆఫీస్ లో ఫిర్యాదు చేయాలని తుంగతుర్తి రవి అన్నారు.

ఈ సమస్య పై వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ కి,మున్సిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేసిన నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి.

# ప్రభుత్వ పథకాలను యువత వినియోగించుకోవాలి,





జనసముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 8:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ అన్నారు,

మంగళవారం రోజున జైపూర్ మండలప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా వచ్చిన దరఖాస్తు వివరాలను ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్ ను అడిగి తెలుసుకున్నారు, ఏప్రిల్ 14వ తేదీ వరకు దరఖాస్తులను ఆన్లైన్లో, ఆఫ్లైన్లో స్వీకరించాలని దరఖాస్తుదారులకు ఏమైనాసందేహాలు ఉంటే వాటిని వారికి తెలియజేయాలని దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు, వారి వెంట ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్, ఉన్నారు

# నిలువ నీడ లేకుండా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

- ఇందిరమ్మ రాజ్యంలో మంజూరు పత్రాల పేరుతో అమాయక ప్రజలను దగా చేసిన హస్తం ప్రభుత్వం..
- అభయ హస్తం కాదు ప్రజల పాలిట - భస్మాసుర హస్తం- మాజీ ఎమ్మెల్యే శ్రీమతి హరిప్రియ నాయక్

మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని బయ్యారం మండలం నామాలపాడు గ్రామపంచాయతీకి చెందిన ఆదివాసి గూడెంలోని ప్రజలను ఇందిరమ్మ మంజూరు పత్రాల పేరుతో బురిడీ కొట్టించి దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు పట్ల ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి హరిప్రియ నాయక్ ధ్వజమెత్తారు. ఈరోజు నామాలపాడు గ్రామపంచాయతీ నందు ఆదివాసి గూడెంలోని ప్రజలను మాజీ ఎమ్మెల్యే శ్రీమతి హరిప్రియ నాయక్ స్వయంగా కలిసి వారి సాధక బాధలను తెలుసుకున్నారు.పైలెట్ ప్రాజెక్టు పేరిట ఇందిరమ్మ ఇళ్ల పేరుతో 2025,జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున నామాలపాడు లోని 115 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించి, అందించిన మూడు రోజుల తర్వాత సర్వే జరిపించి మరల ఇస్తామని మాయ మాటలు చెప్పి మంజూరు పత్రాలను వెనక్కి తీసుకొని కేవలం 15 మందికి మాత్రమే మంజూరు అయ్యాయని చెప్పి ఈనెల 10వ తారీఖున కేవలం ఇద్దరికీ మాత్రమే మంజూరయ్యాయి అంటూ శంకుస్థాపన చేస్తామంటూ హంగు ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వ పనితీరు పట్ల మరియు అటు అర్హులైన లబ్ధిదారులను ఇటు ఒక గ్రామపంచాయతీ మొత్తం గ్రామస్తులను మోసగించారని ఇదెక్కడి వింత సంస్కృతి అని ప్రభుత్వాన్ని నిలదీశారు. పైలెట్ ప్రాజెక్టు అంటే ఏదైనా కొత్త పథకాన్ని ప్రారంభించినప్పుడు మొదట అక్కడ మంజూరైన వాటిని అన్నిటిని అందరికీ అందేలా చేసి ఇవ్వాలి కానీ పైలెట్ ప్రాజెక్టు పేరుతో 115 మంది



లబ్ధిదారులకు అసలు నివసించడానికి ఇల్లు లేకపోయినప్పటికీ మీకు ఇల్లు మంజూరయ్యాయి అని చెప్పి నమ్మబలికి వారికి మంజూరు పత్రాలు ఇచ్చిన తర్వాత ఇల్లు మంజూరయ్యాయి అన్న సంతోషంలో చాలామంది లబ్ధిదారులు కొత్త ఇల్లు వస్తుందని ఆనందంలో ఉన్న ఇంటిని కూడా కూల్చి వేసుకొని బాత్రూంలలో పడుకోవడం అనేది దయనీయమైన పరిస్థితి అని ఇటువంటి కల్లబొల్లి మాటలు, గారడి మాటలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లితాయని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మండిపడ్డారు.అంతేకాకుండా ఈ యొక్క గ్రామపంచాయతీని దత్తత తీసుకుంటానని చెప్పిన ఎంఎల్ఏ కోరం కనకయ్య పూర్తిగా ఆదివాసులను మోసగించారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన మంజూరు పత్రంలో మంజూరు పత్రం మంజూరైన 30 రోజులలో ఇంటిని పూర్తి చేయాలని మార్గదర్శకాలు ఇచ్చి నేటికీ 90 రోజులు పూర్తవుతున్న కూడా వాటిని కార్యరూపం దాల్చక పోవడం అనేది ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు.అంతేకాకుండా అన్ని అర్హతలు ఉండి అసలు నివసించడానికి పక్కా గృహం కూడా లేకుండా పూరి గుడిసెలలో పెంకుటింట్లో ఉంటున్న వారికి ఇందిరమ్మ రాజ్యంలో ఖచ్చితంగా ఇల్లు మంజూరు చేస్తామని ప్రగల్బాలు పలికిన ప్రజాపాలన ప్రభుత్వం ఇప్పుడు ఎక్కడ అని ప్రశ్నించారు.ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం అని నిలదీశారు. అంతేకాకుండా ఈ యొక్క గ్రామపంచాయతీలో 86 మంది లబ్ధిదారుల రేషన్ కార్డు మంజూరుకు అర్హత ఉన్న కేవలం ఆరుగురికి మాత్రమే మంజూరు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందనీ ఇదేనా మీ ప్రభుత్వ పనితీరు అని ప్రశ్నించారు. కేవలం మాటలకే పరిమితమై ప్రజల పాలిట ఆపన్న హస్తమని చెప్పుకొని నేడు బస్మాసుర హస్తం లాగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలోబయ్యారం మండల అధ్యక్షులు మాజీ వైస్ ఎంపీపీ తాత గణేష్

పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ,మండల ఉపాధ్యక్షులు బానోత్ మురళీకృష్ణ , ఆత్మకమిటి జిల్లా మెంబర్ ఏనుగుల ఐలయ్య,మాజీ ఎంపీటీసీ వజ్జ భద్రయ్య,పొడుగు సుగుణ, బయ్యారం మండల యూత్ అధ్యక్షులు బాణోత్ లక్ష్మణ్ నాయక్,బయ్యారం మండల ప్రచార కార్యదర్శి యూత్ ఉపాధ్యక్షులు రేపాకుల వెంకన్న,మండల నాయకులు,జర్పుల శ్రీను ఎస్టి సెల్ మండల అధ్యక్షులు ఇస్లావత్ వీరన్న , మాజీ సర్పంచ్లు ఇర్ప మమత ,వంకుడోత్ జగన్,తెల్లం వెంకన్న,మండల నాయకులు బండమీది సంపత్, కొత్తపేట గ్రామశాఖ అధ్యక్షులు శరత్ బాబు, తొట్టి అనిల్,రాజేష్,రామన్న,నిలారపుసంపత్,దేవోకి,నవీన్ ,మహేష్,వికాస్ రేఖన్న, బయ్యారం సోషల్ మీడియా భూక్య రేవంత్ నాయక్, పందుల తరుణ్, బి ఆర్ఎస్మండల నాయకులు , ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, గ్రామశక అధ్యక్షులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొనసాగుతున్న ఉత్సవాలు

జనసముద్రం న్యూస్ కోహెడ ఏప్రిల్ 8 :( కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి మరియు శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దేవస్థానం హరిహర క్షేత్రం లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని పంచాహ్నిక ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. నవమి రోజున స్వామివారి కల్యాణోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. అశేష భక్తజనం రామనామస్మరణతో మారుద్రోగింది. మంగళవారం రోజున స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం ఉదయం సాయంకాలము వేళల్లో హెూమం నిర్వహించారు అలాగే స్వామివారిని పల్లకి లో ఉంచి ఆలయం చుట్టూ ఊరేగించారు. శ్రీరామ నామస్మరణతో ఆలయం మారం రోగింది. బలిహరణ కార్యక్రమం అనంతరము జరిగింది. అర్చక నిర్వహకులు కోహెడ ప్రసాదరావు శర్మ వైదిక నిర్వహణలో యజ్ఞీక కృతవులు వంగీపురం శ్రవణ్ కుమార్ ఆచార్యులు నిర్వహించారు. పలువురు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే బుధవారం రోజున శకతోత్సవం





బండ్లు తిరుగుట జాతర ఉత్సవాలు, శ్రీ సీతారాముల స్వారీ సేవ ఉంటాయని అలాగే గురువారం ఉదయం రథోత్సవం జరుగుతుందని వైదిక నిర్వాహకులు ప్రసాదరావు శర్మ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో "స్పేస్ ఆన్ వీల్స్" మొబైల్ ఎగ్జిబిషన్



కరీంనగర్(జనసముద్రం న్యూస్):

మొట్టమొదటిసారిగా కరీంనగర్ జిల్లాలో రుక్మాపూర్ గ్రామంలోని సైనిక గురుకుల పాఠశాలలో మంగళవారం రోజున స్పేస్ ఆన్ వీల్స్ మొబైల్ ఎగ్జిబిషన్ ప్రదర్శించబడింది. ఈ ప్రదర్శన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ద్వారా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ హైదరాబాద్, వారు చేపట్టబడిన వినూత్న ప్రచార యాత్రలో అంతర్భాగం, అంతరిక్ష విజ్ఞానాన్ని విద్యార్థులకు మరింత సులభంగా అర్థమయ్యే రీతిలో తెలియజేయాలన్న లక్ష్యంతో ఎన్ఆర్ఎస్సి సంస్థ వారు "స్పేస్ఆన్‌వీల్స్"నుగత2సంవత్సరాలుగానిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన నినాదం "రీచ్ ది అన్ రీచబుల్" గా పేర్కొన్నారు. అంతరిక్ష విద్య మరియు దాని అనుభవాలను సందర్శించడానికి తక్కువ అవకాశాలు ఉన్న గ్రామీణ పిల్లలకు అందించడం దీని లక్ష్యం. ప్రత్యేకంగా డిజైన్ చేసిన బస్సును ఉపయోగించి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి కళాశాలలు మరియు పాఠశాలల విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానాన్ని తీసుకువెళ్లే లక్ష్యంతో రూపొందించారు. ఈ ప్రత్యేక వాహనంలో ఉపగ్రహ నమూనాలు, లాంచ్ వెహికల్స్, భారత అంతరిక్ష ప్రయోగాల విజయాలు, భవిష్యత్తు ప్రాజెక్టుల వివరాలు మరియు అంతరిక్ష విజ్ఞాన సంబంధిత వీడియోలు చూపించారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న ముఖ్య అతిథి సైంటిస్ట్ డాక్టర్ ఆర్.శ్రీనివాస్, ఎన్ఆర్ఎస్సి విద్యార్థులకు Overview of ISRO and its achievements అను అంశం మీద కూలంకషంగా విద్యార్థులకు అర్థమయ్యే వివరించారు. తరువాత విద్యార్థులతో సంభాషించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సహనంతో సమాధానాలు చెబుతూ విజ్ఞానాన్ని మరింత స్పష్టంగా వివరించారు. ఈ ప్రదర్శన అనంతరం విద్యార్థులు భవిష్యత్తులో శాస్త్రవేత్తలు కావాలన్నా ఆసక్తిని వ్యక్తి పరిచారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులలో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందిస్తాయి. అలాగే ఎన్ఆర్ఎస్సి శాస్త్రవేత్త డాక్టర్ టి. శంకర్ ప్రసాద్ వివిధ ఉపగ్రహాలు మరియు ప్రయోగ వాహనాల నమూనాలను వివరించారు. భారత అంతరిక్ష విజ్ఞానాన్ని అందరికీ చేరవేయడంలో ఇస్రో చేస్తున్న ఈ కృషి అభినందనీయం కార్యక్రమం తర్వాత విద్యార్థులకు ఇంత అద్భుతమైన అవకాశాన్ని అందించినందుకు శాస్త్రవేత్తలను డైరెక్టర్ కల్నల్ కె.సి.రావు, ప్రిన్సిపాల్ కాళహస్తి మరియు ఉపాధ్యాయులు సత్కరించారు.

# గౌడ మహిళలను ఆలయంలో పూజలు నిర్వహించకుండా అడ్డుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- గౌడ,గీత కార్మికుల కుటుంబాలపై,పీడిత వర్గాల పై గ్రామాభివృద్ధి కమిటీల దౌర్జన్యం ఆగడాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి
- నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు,యం యస్ పీ జిల్లా అధ్యక్షులు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.08) జనసముద్రంన్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:- నిజామాబాద్ జిల్లా అర్మూర్ డివిజన్ పరిధిలోని ఎర్రగట్ల మండలం తాళ్లపల్లి గ్రామంలో శ్రీరామనవమి రోజున దేవాలయానికి వెళ్లిన శ్రీరామనవమికి గౌడ కుటుంబ మహిళలు గుడికి వెళ్తే వారిని రానివ్వక వీడిసి సభ్యులు,గుడి పూజారితో సహా అవమానించారు. దీనిని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర



స్వామి మాదిగ అన్నారు.గౌడ,గీత కార్మికుల కుటుంబాలపై గ్రామాభివృద్ధి కమిటీల దౌర్జన్యం ఆగడాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ,గీత కార్మికులు తమ గీత వృత్తిపై ఆధారపడి వేలాది కుటుంబాలు జీవిస్తున్నారు.తాటి చెట్టు ఎక్కి కిందికి దిగేంత వరకు క్షణక్షణం జీవన్మరణ సమస్యలతో ఇబ్బందులు ఒక పక్క ఉండగా..ఎలాంటి చట్టబద్ధతలేని వీడీసీ లు పీడిత వర్గాలకు చెందిన వృత్తిదారులు,సామాన్య ప్రజల పైన కుల బహిష్కరణలు,గ్రామ బహిష్కరణలు నిత్య కృత్యమవుతున్నాయి.అని ఇందులో భాగమే ఎర్రగట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామ గౌడ గీత కార్మికుల బతుకులు ఆందోళనకరంగా మారినాయి.ఊర్లో కల్లు అమ్మాలన్నా,కూల్డ్రింకులు,ఇతర నిత్యవసర సరుకులు అమ్ముకోవాలన్నా,ఏ పని చేయాలన్నా వీడిసి లకు మాముళ్లు ఇవ్వాల్సిందే అని లేకుంటే కుల బహిష్కరణ,గ్రామ బహిష్కరణలు చేసి జరుమానా విధిస్తూ రాక్షసానందం పొందుతున్నారు అని అన్నారు.వీడీసీ ల పేరిట సమాంతర ప్రభుత్వాలను నడుపుతు సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,ఈమధ్య ఎర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామ గౌడ కుటుంబాలను బహిష్కరించగా,శనివారం శ్రీరామ నవమికి వెళ్లిన గౌడ మహిళల కులస్తులను వీడీసీ సభ్యులు,పూజారి అడ్డుకోవడం అంటే దేవుని పైన కూడా వీడిసి ఆగడాలు కొనసాగుతున్నాయి అని అనడానికి నిదర్శనం అని అన్నారు.ఇలాంటి అనేక సంఘటనలు వెలుగులోకి రానివి ఎన్నో జరుతున్నాయి అని,వాటన్నిటిని ప్రభుత్వం ఉన్నత అధికారులతో ప్రత్యేక విచారణ జరిపి,వెలికితీసి గ్రామ అభివృద్ధి కమిటీల ఆగడాలపై చర్య తీసుకొని,భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని అన్నారు.ప్రభుత్వం స్పందించి వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని లేనిచో గీత,గౌడ కార్మికులను,పీడిత వర్గాలను ఏకం చేసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు.ఈ ఖండన ప్రకటన జారీ చేసిన వారిలో

ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, మండల ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ, మండల కన్వీనర్ పందుల భిక్షపతి మాదిగ,సీనియర్ నాయకులు గట్టు రాములు మాదిగ,భూషి చంద్రయ్య మాదిగ,గురుకు యాదగిరి మాదిగ,మందుల విజయ్ మాదిగ,మాదిగ విద్యార్థి సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ తదితరులు ఉన్నారు.

# సమాజంలో తనదైన ముద్ర వేసుకున్న మిత్రుడు పిట్టల నర్సింగ్ రావు

## –బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.08) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ ఈనాడు రిపోర్టర్ గా అనేక సంవత్సరాలు పనిచేసి తనదైన శైలిలో ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టుగా దివంగత పిట్టల నర్సింగ్ రావు చిరస్థాయిగా నిలిచిపోతారని,అదే సమయంలో మిత్రుడిగా ఆయనతోగడిపినగుర్తులనునెమరువేసుకున్న బిజెపి మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెడ్



ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి మంగళవారం రోజున అంకుషాపూర్ లో దివంగత ఈనాడు రిపోర్టర్ నర్సింగ్ రావు స్మారకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రం కేంద్రాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించడం జరిగింది.

# ఇందారం ఎక్స్ రోడ్ వద్ద ప్రమాదం, ఒకరు మృతి







జనసముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 8:

ఇందారం ఎక్స్ రోడ్ వద్ద రెండు వాహనాలు ఢీకొనడంతో మహిళ మృతి చెందినట్లు జైపూర్ ఎస్సై శ్రీధర్ తెలిపారు, జైపూర్ ఎస్సై శ్రీధర్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా ఇందుర్తి గ్రామానికి చెందిన నడి గొట్టు కిరణ్ అనే వ్యక్తి మంచిర్యాలలో వారి సంబంధికుల శుభకార్యానికి తిరిగి వెళుతున్న సందర్భంలో ఇందారం క్రాస్ రోడ్ వద్ద చెన్నూరు వైపు నుండి అతివేగంగా అజాగ్రత్తగా వస్తున్నా తుఫాన్ వాహనం నెంబర్ ఏపీ 21 టీ ఎక్స్ 0117 నెంబరు గల వాహనం గోదా వరి ఖని వైపు వెళుతున్న నడి గొట్టు కిరణ్ కు చెందిన ఎం.హెచ్04EX9440 ఢీకొనడంతో కారులో ఉన్న సంధ్యా రాణి అనే మహిళకు తీవ్ర గాయాలు కాగా హాస్పిటల్ కి తరలించగా డాక్టర్ పరిశీలించి మరణించింది అని నిర్ధారించారని, కారులో ఉన్న ఆకాంక్ష అనే మహిళకు కాలు ఫ్రాక్చర్ అయినదని కారు యజమాని నడి గొట్టు కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు జైపూర్ ఎస్సై శ్రీధర్ తెలిపారు

# ప్రజలకు పీఎం సూర్య ఘర్ పథకం పై అవగాహన కల్పించాలి...

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



జనసముద్రం న్యూస్ : ఏప్రిల్ 8 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్) పెద్దపల్లి జిల్లాలోని ప్రజలకు పీఎం సూర్య ఘర్ పథకం పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సోలార్ విద్యుత్ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణ రెడ్కో ద్వారా పీఎం సూర్య ఘర్ – ముఫ్త్ బీజ్లి యోజన పథకం అమలు చేస్తున్నామని, ఈ పథకం క్రింద ప్రజలు స్వచ్ఛందంగా ఇంటి పై రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని అన్నారు. ఇంటి పై 2 కిలో వాట్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే 150 యూనిట్ల వరకు, 3 కిలో వాట్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే 300 యూనిట్ల వరకు ప్రతి నెలా ఉచితంగా విద్యుత్ పొందవచ్చని అన్నారు.

ఇంటి పై ఏర్పాటు చేసుకునే రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ కు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, కిలో వాట్ కు 30 వేలు , 2 కే.డబ్ల్యూ కు 60 వేలు, 3 కే.డబ్ల్యూ కు 78 వేల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.

ప్రభుత్వం రెడ్కో ద్వారా అందించే వివిధ సబ్సిడీలను వివిధ శాఖల అధికారుల ద్వారా సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సోలార్ ప్లాంట్ ను మన ఇంటి పై ఏర్పాటు చేసుకోవడం ద్వారా మనకు ఉచిత విద్యుత్ అందుతుందని, మన అవసరాలకు మించి అధికంగా విద్యుత్ ఉత్పత్తి చేసే సమయంలో గ్రిడ్ కు విక్రయించడం ద్వారా మనకు ఆదాయం కూడా లభిస్తుందని అన్నారు.

ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, డి ఆర్ డి ఓ కాలిందిని, ఎల్.డి.ఎం.వెంకటేష్,సంబంధిత అధికారులు, విద్యుత్ శాఖ ఏఈ సురేష్, తదితరులు పాల్గొన్నారు.